


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## పత్రికా స్వేచ్ఛపై దాడి దారుణం

మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

4



# ఎట్టిపరిస్థితుల్లోనూ పంద్రాగస్టు నుంచే..

## - 'మహిళలకు ఉచిత బస్సు' పథకంపై తుది కసరత్తు

- ❑ ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు
- ❑ ఆర్థికంగా భారమైనా చెప్పిన తేదీనుంచే అమలుకు నిర్ణయం
- ❑ ఇకపై ఆర్టీసీలో ప్రవేశ పెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే..
- ❑ అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

3

# స్వచ్ఛతే.. శ్రీరామరక్ష!



- అంటువ్యాధులు ప్రబలకుండా శుభ్రతకు అధిక ప్రాధాన్యం
- డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలు పెంచాలి
- ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఫోకస్ పెట్టండి
- సర్క్యులర్ ఎకానమీలోకి పాల్టీ వేస్ట్..
- సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వీలైతే కొత్త పాలసీ
- లెగసీ వేస్ట్ కన్పించకూడదు
- మున్సిపల్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

4

కూటమి తొలి ఏడాది పాలనపై -జగన్ బాబా 40 దొంగల ముఠా చేస్తున్న అసంబద్ధ, అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత తెలుగుదేశం జెండా ధరించిన ప్రతి ఒక్కరిపై ఉంది. దార్శనికుడు, అనుభవజ్ఞుడైన చంద్రబాబు సారధ్యంలోని కూటమి తొలి ఏడాది పాలనతో జగన్ తొలి ఏడాది పాలన పోలికకు -అంగూష్టమాత్రం. నక్కకీ నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం. కూటమి అప్రతిహత విజయాల ప్రతిష్టను దెబ్బతీసేందుకు -బురదప్రాయ అబద్ధాలను భుజానమోస్తున్న జగన్ సారధ్య వైసీపీలకు తగిన సమాధానం చెప్పడమంటే -కూటమి విజయాలకు విస్తృత ప్రచారం కల్పించడమే. రాష్ట్రాభివృద్ధిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న చిత్తశుద్ధి, సంకల్పాన్ని -రాష్ట్రంలోని ప్రతి ఇంటికి చేర్చడమే.

**తొలి ఏడాది పాలనపై**
**జగన్ బాబా 40 దొంగల అబద్ధాలను నిలదీద్దాం**

2

## దేశ గతిని మార్చిన పీవీ

జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి

## ఆర్థిక సంస్కరణల రూపకర్త పీవీ

- మంత్రి లోకేష్ నివాళి

3



సుపరిపాలనలో తొలి అడుగుపై..

## ఎన్టీఆర్ భవన్‌లో నేడు టీడీపీ ప్రత్యేక సమావేశం

- ఏడాది పాలనా విజయాలు, ఇంటింటి ప్రచారం, సంస్థాగత ఎన్నికలపై చర్చ
- నేతలకు దిశానిర్దేశం చేయనున్న అధినేత చంద్రబాబు

6

## టెక్నాలజీతో నేరాలకు అడ్డుకట్ట

- మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట
- మొబైల్ ఫోనే రక్షణకు అస్త్రం
- హోం మంత్రి వంగలపూడి అనిత ఉద్ఘాటన
- విజయవాడలో సురక్ష 360 కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి

3

## అమృత్ స్కీమ్ ద్వారా తాగునీటి పైప్‌లైన్లు

*టిడ్కో ఇళ్లు త్వరలో పూర్తి చేస్తాం: పురపాలక మంత్రి నారాయణ*

6

## తొలి ఏడాది పాలనపై

# జగన్‌బాబా 40 దొంగల అబద్ధాలను నిలదీయాలి

| నాడు | నేడు |
|---|---|
| • జగన్ తొలి ఏడాది పెంచిన పింఛను రూ.250. | • చంద్రబాబు తొలి ఏడాది పెంచిన పింఛను రూ.1000. |
| • అమ్మఒడిగా ఒక్క బిడ్డకు మాత్రమే ఇచ్చింది రూ.13,000. అమ్మఒడి వర్తింపు 42లక్షల మందికి మాత్రమే. | • ఉన్న బిడ్డలందరికీ తల్లికి వందనం వర్తింపు. రూ.26 వేలనుంచి రూ.52 వేలవరకూ అందచేత. 'అమ్మకు వందనం' 67 లక్షల మందికి. |
| • మెగా డీఎస్సీపై మాట తప్పి మడమ తిప్పాడు. | • మెగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ ప్రారంభం. 16,347 ఉద్యోగాలు |
| • అన్న క్యాంటీన్లను రద్దు చేశాడు. | • అన్న క్యాంటీన్లు పునరుద్ధరించింది. రూ.5కే రోజుకు 2.5లక్షల మందికి భోజనాలు సరఫరా. |
| • వంటగ్యాస్ రేట్లు భారీగా పెంపు. | • ఇప్పటికే పంపిణీ చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్లు 1.83 కోట్లు. |
| • 2023-24లో సేకరించిన ధాన్యం 41లక్షల మెట్రిక్ టన్నులు. రైతు ఖాతాలో నగదు జమ 3 నెలల తరువాతే.. | • తొలి ఏడాది సేకరించిన ధాన్యం 55లక్షల మెట్రిక్ టన్నులు. నగదు జమ 24 గంటలలోనే. ఇప్పటికి రూ.13వేల కోట్లు జమ. |
| • మత్స్యకారుల వేట విరామ భృతి రూ.10వేలు. | • మత్స్యకారుల వేట విరామ భృతి రూ.20,000. |
| • నాయీ బ్రాహ్మణుల గౌరవ వేతనం రూ.15వేలు. | • నాయీ బ్రాహ్మణుల గౌరవ వేతనం రూ.25,000. |
| • చేనేతలకు జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ లేదు. | • చేనేతలకు జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ 5శాతం. |
| • మద్య నిషేధంపై మాటతప్పి మడమ తిప్పారు. విషపూరిత మద్యం పోసి వేలమంది ప్రాణాలు తీశారు. లక్షలమంది ఆరోగ్యాలు గుల్లచేసి రూ.32వేలకోట్లు దోపిడీకి పాల్పడ్డారు. | • నాణ్యమైన మద్యం రూ.99కే సరఫరా. డ్రగ్స్, గంజాయి, నాటుసారాపై ఉక్కుపాదం. |
| • ఉచిత ఇసుక రద్దు. 200మందికి పైగా భవన నిర్మాణ కార్మికుల ఆత్మహత్యలు. | • ఉచిత ఇసుకను ప్రవేశపెట్టి 125 వృత్తులు, వ్యాపారులకు తోడ్పాటు. |
| • రైతు భరోసాకు రాష్ట్ర నిధులనుంచి ఇచ్చింది రూ.7,500. | • అన్నదాత సుఖీభవకు రాష్ట్ర నిధులు రూ.14,000. |
| • ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.3.50. | • ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే. |
| • ఏడాదికి సరాసరి రైతు ఆత్మహత్యలు 300మంది. | • రైతు ఆత్మహత్యలు 50లోపు. |
| • డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల పరిమితి రూ.5లక్షలు. | • డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.10లక్షలు. |
| • నాడు పంచాయితీలు, మున్సిపాల్టీల నిధుల మళ్లింపు రూ.15వేల కోట్లు. | • దారి మళ్లించకుండా కేంద్ర నిధులు విడుదల. 13,326 గ్రామసభల తీర్మానాల ద్వారా రూ.4,500 కోట్ల పనులు. 85 లక్షల టన్నుల చెత్త తొలగింపు. |
| • వన్ టీచర్ వన్ క్లాస్ 1,200 పాఠశాలలు. | • వన్ టీచర్ వన్ క్లాస్ 9వేలకు పైగా పాఠశాలలు. |
| • బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లింపు. | • దారి మళ్లించకుండా సబ్‌ప్లాన్ నిధులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ స్వయం ఉపాధికి. |
| • కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమివేత. | • ఇప్పటికే రూ.9.40లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షణ. 8 లక్షల ఉద్యోగాలకు అవకాశం. |
| • పోలవరం.. నదుల అనుసంధానం, ప్రజా రాజధాని అమరావతి విధ్వంసం. | • పరుగులు పెడుతున్న పోలవరం, అమరావతి అభివృద్ధి. |
| • గుంతలమయమైన రహదారులు. | • 20వేల కి.మీ గుంతలులేని రోడ్ల నిర్మాణం. |
| • ఏడాదికి సరాసరి 1.5లక్షల పోలీస్ కేసులు ప్రజలపై నమోదు. | • మాఫియా, రౌడీలు, విధ్వంసకారులపై 99వేల కేసులు నమోదు. |
| • ఉద్యోగులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, నీరు-చెట్టు, కాంట్రాక్టర్లు వగైరా బకాయిలు రూ.1,40,000 కోట్లు. | • ఇప్పటికే రూ.25వేల కోట్ల బకాయిలు చెల్లింపు. |
| • నాడు రూ.10 లక్షల కోట్ల అప్పులు. | • వడ్డీలు, అసలు వాయిదాలు వెరసి.. రూ.70వేల కోట్లు చెల్లింపు. |
| • లాండ్ టైట్లింగ్, లాండ్, శాండ్, మైన్, వైన్, గంజా డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం మాఫియాల దాడులతో ప్రజల మాన, ధన, ప్రాణాలకు రక్షణ లేదు. | • మాఫియాలపై ఉక్కుపాదం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ. ప్రజలకు స్వేచ్ఛ. |

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# ఎట్టిపరిస్థితుల్లోనూ పంద్రాగస్టు నుంచే..

- 'మహిళలకు ఉచిత బస్సు' పథకంపై తుది కసరత్తు
- ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు
- ఆర్థికంగా భారమైనా చెప్పిన తేదీనుంచే అమలుకు నిర్ణయం
- ఇకపై ఆర్టీసీలో ప్రవేశ పెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే..
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



అమరావతి (చైతన్య రథం): ఎన్నికల్లో హామీనిచ్చిన సూపర్ సిక్స్‌లోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆగస్ట్ 15నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు కొత్త బస్సులు కొనడంగానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడంగానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు.

### ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి

రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులున్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఖర్చు ఎలా నియంత్రించాలి? ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పెంపొందించాలి? అన్న దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని సూచించారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గరనుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

### వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం

'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తిస్థాయిలో కసరత్తు జరగాలి' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### అదనంగా 2,045 బస్సులు అవసరం

కొత్త పథకం అమలుకు అదనంగా 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.

### ఏడాదిలో 88.90 కోట్ల ప్రయాణాలుగా అంచనా

రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లుంటే అందులో మహిళలు 2.62 కోట్లున్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏటా 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.9 కోట్లసార్లు ప్రయాణించే వీలుందని అధికార్లు లెక్కలు వేస్తున్నారు.

### అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశపెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

### 57శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే

మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ బస్సులున్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

---

## దేశ గతిని మార్చిన పీవీ

**జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి**



అమరావతి (చైతన్య రథం): భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన నివాళి అర్పించారు. ఈమేరకు శనివారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ఆయన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ గతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు' అని చంద్రబాబు కొనియాడారు.

## ఆర్థిక సంస్కరణల రూపకర్త పీవీ

**- మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు.

తొలి తెలుగు ప్రధానిగా, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పీవీ కీర్తిగడించారని కొనియాడారు. పీవీ నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి. దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## టెక్నాలజీతో నేరాలకు అడ్డుకట్ట

- మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట
- మొబైల్ ఫోనే రక్షణకు అస్త్రం
- హోం మంత్రి వంగలపూడి అనిత ఉద్ఘాటన
- విజయవాడలో సురక్ష 360 కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి



విజయవాడ (చైతన్యరథం): మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం ప్రారంభించారు. విజయవాడలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావు, సుజనాచౌదరి, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, తదితరులు పాల్గొన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా 28 సురక్ష డివైజ్ కిట్లను అధికారులకు హోం మంత్రి అనిత అందజేశారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందన్నారు. సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉందని ప్రశంసించారు. ఎక్కడ నేరం జరిగినా, ట్రాఫిక్ స్తంభించినా.. అసాంఘిక శక్తుల అడ్డాలను టెక్నాలజీ ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటు న్నారని తెలిపారు. అస్త్రం యాప్ ద్వారా ఎప్పటి కప్పుడు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని.. సురక్ష యాప్, సురక్ష డివైజ్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నా రు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రజలు కూడా అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని కోరారు. ఇలాంటి మోసాలను కూడా అరికట్టేందుకు టెక్నాలజీ ద్వారా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

శక్తి యాప్ ద్వారా మహిళలకు భద్రత, భరోసా ఇస్తున్నామని ఉద్ఘాటించారు. మొబైల్ మన చేతిలో ఉంటే.. ప్రపంచం మొత్తం మన చేతిలోనే ఉంటుందని సీఎం చంద్రబాబు చెబుతారని గుర్తుచేశారు. అదే మొబైల్‌ను మనకు రక్షణగా, అస్త్రంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్న వారు వాట్సాప్ నెంబర్‌కు ఒక్క మెసేజ్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తం అవుతారన్నారు. నేడు పోలీసింగ్ అనేది ప్రజలకు చాలా చేరువ అవుతోందన్నారు. ప్రజల భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. స్మార్ట్, ఇన్విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నామన్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. కాగా ప్రతి గ్రామం, ప్రతి వీధి సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలనేది సురక్షా 360 లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు.

చైతన్యరథం

# స్వచ్ఛతే.. శ్రీరామరక్ష!



- అంటువ్యాధులు ప్రబలకుండా శుభ్రతకు అధిక ప్రాధాన్యం
- డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలు పెంచాలి
- ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఫోకస్ పెట్టండి
- సర్క్యులర్ ఎకానమీలోకి పాల్టీ వేస్ట్..
- సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వీలైతే కొత్త పాలసీ
- లెగసీ వేస్ట్ కన్పించకూడదు
- మున్సిపల్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): మున్సిపాల్టీలు, కార్పొరేషన్లల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ శాఖను చంద్రబాబు సమీక్షించారు. శాఖ పనితీరు, దాని పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రగతి, వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెప్మా పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలను ముఖ్యమంత్రి చర్చించారు. సమీక్షలో భాగంగా అధికారులకు కొన్ని సూచనలు చేస్తూ.. "వర్షాకాలం వస్తోంది. దోమలు పెరుగుతాయి.. డ్రైనేజీలు పొంగి పొర్లకుండా చూసుకోండి.నీరు కలుషితం కాకూడదు.. స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందివ్వాలి. అంటు వ్యాధులు ప్రబల కూడదు. దోమలవల్లే వ్యాధులు వస్తాయి. దీన్ని నివారించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి. కొన్ని ప్రాంతాల్లో పాల్టీ వేస్ట్‌వల్ల పరిసరాలు అపరిశుభ్రమవుతున్నాయి. పాల్టీ వేస్టును ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా.. పద్ధతి ప్రకారం జరిగేలా చూడాలి. పాల్టీ వేస్ట్ కోసం ప్రత్యేకంగా పాలసీని తీసుకురండి. దీనికి అవసరమైతే సర్క్యులర్ ఎకానమీని కూడా అనుసంధానం చేసుకోవచ్చేమో పరిశీలించండి" అని సూచించారు.

### డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలి

"డ్వాక్రా సంఘాల ద్వారా మహిళాభివృద్ధి జరుగుతుంది. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. వారు చేసే ఉత్పత్తులు నాణ్యతగా ఉండేలా చూడాలి. దీనికి అవసరమైన నైపుణ్య శిక్షణను డ్వాక్రా మహిళలకు నిరంతరం ఇవ్వాలి. ప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల డ్వాక్రా మహిళల ఆదయాలు, జీవన ప్రమాణాలు పెరగాలి. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మెప్మా అధికారులు పని చేయాలి. ఈ-కామర్స్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలి. మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుంది. ప్రజలకు సేవలు అందించడంతో పాటు.. మనం ఆయా మున్సిపాల్టీలకు ఎంతమేర ఖర్చు పెడుతున్నామనే విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలి. మున్సిపాల్టీల్లో రోడ్లను పూర్తిస్థాయిలో వేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించారు.

### రోడ్లపై చెత్త కన్పించకూడదు

"కాలుష్యం బారినపడి ప్రజలు ఆరోగ్యం దెబ్బతినకూడదు. నగరాలు, పట్టణాల్లో పొల్యూషన్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్బన్ ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ పెరగాలి. డస్ట్ పొల్యూషన్ అనేదే ఉండకూడదు. స్వీపింగ్ మిషన్లతో ఎప్పటికప్పుడు రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలి. మున్సిపాల్టీలు.. కార్పొరేషన్లల్లో స్ట్రీట్ లైటింగ్ కోసం సొంతంగా విద్యుదుత్పత్తి చేసుకునే పరిస్థితి రావాలి. దీనికోసం ఎలాంటి విధానాలు అవలంభించాలో ఆలోచించి.. ఆమేరకు చర్యలు తీసుకోండి. అలాగే విద్యుత్ పొదుపు మీదా దృష్టి సారించండి. అన్న క్యాంటీన్లల్లో నాణ్యత ఎంతమాత్రం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆర్థికంగా కష్టాల్లోవున్నా.. దీన్ని అమలు చేస్తున్నాం. ఎవరైనా విరాళాలివ్వడానికి ముందుకు వస్తే స్వీకరించండి" అని సీఎం సూచించారు.

### ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యను పరిష్కరించండి

"మున్సిపల్ శాఖ పరిధిలోని ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలిన సీఎం సూచించారు. గత ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ విధానాన్ని అస్తవ్యస్తం చేసేసింది. ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడంతోపాటు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. అర్బన్ హౌసింగ్ విభాగాన్ని గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. గత ప్రభుత్వంలో అర్బన్ హౌసింగ్ లబ్దిదారులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు. రకరకాల సమస్యలున్నాయి. త్వరలోనే దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తాం. ఎస్టీపీ ప్లాంట్ల ద్వారా నీటిశుద్ధి చేసే అంశంపై మరింతగా ఫోకస్ పెట్టి.. ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. లెగసీ వేస్ట్ అనేది మున్సిపాల్టీలకు.. ప్రజలకు భారంగా మారింది. లెగసీ వేస్ట్ కన్పించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు.. భవిష్యత్తులో చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేసేలా చర్యలు తీసుకోవాలి" అని చంద్రబాబు ఆదేశించారు.

### కేంద్రం నుంచి వీలైనన్ని నిధులు తేవాలి

"మున్సిపల్ శాఖ పరిధిలో కేంద్ర ప్రాజెక్టులు ఏమున్నాయో చూసుకుని.. వాటికి మరిన్ని నిధులు ఏవిధంగా తీసుకురావాలనే అంశంపై దృష్టి సారించాలని సూచించారు. ఈమేరకు ఏమైనా బిల్లులు పెండింగ్‌వున్నా.. యూసీల విషయంలో ఏమైనా సమస్యలున్నా.. వాటిని ఆర్థిక శాఖతో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలి. ఆర్థిక శాఖ కూడా ఈ విషయంలో మున్సిపల్ శాఖకు సహకరించాలి. గత ప్రభుత్వం వివిధ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రానికి చాలా నిధులు రాలేదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి తలెత్తకూడదు. ఇప్పుడు ఏఐఐబీ నుంచి వచ్చిన రూ.5800 కోట్లు, స్వచ్ఛ భారత్ కింద వచ్చిన రూ.3000 కోట్ల పనులను వేగంగా జరిపించేలా చర్యలు తీసుకోవాలి. అమృత్, అమృత్-2, ఏఐఐబీ, యూఐడీఎఫ్ ప్రాజెక్టుల్లో జాప్యం జరగకుండా చూసుకోవాలి" అని చంద్రబాబు సూచించారు. సమీక్షలో మున్సిపల్ మంత్రి నారాయణ, మున్సిపల్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

## పత్రికా స్వేచ్ఛపై దాడి దారుణం

**మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ సీఎం చంద్రబాబు ఖండించారు. హైదరాబాద్‌లోని ఛానల్ కార్యాలయంపై దుండుగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడాన్ని తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటులేదని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదని.. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరని స్పష్టం చేశారు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సీఎం చంద్రబాబు సంఘీభావం ప్రకటించారు.

## మహా టీవీపై దాడి గర్హనీయం

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

అమరావతి(చైతన్యరథం): హైదరాబాద్‌లోని మహా టీవీ కార్యాలయంపై దాడి గర్హనీయమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఖండించారు. వార్తలు, కథనాలపై అభ్యంతరాలు తెలియజేసే పద్ధతి ఇది కాదన్నారు. మీడియా హౌస్‌లపై దాడులకు పాల్పడటం సమంజసం కాదన్నారు. మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలన్నారు. దాడికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు.

## విద్యకే ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత

**- విద్యా శాఖలో విప్లవాత్మక మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం**
**- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా**



మర్రిపూడి (చైతన్యరథం): విద్యకే కూటమి ప్రభుత్వం మెదటి ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం కూచిపూడి జడ్పీ హైస్కూల్‌ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలు, బోధనా తీరును మంత్రి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... విద్యా శాఖలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. విద్యారంగంలో దేశంలోనే మిన్నగా ఏపీని నిలబెట్టేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో నాడు నేడు పేరుతో ప్రభుత్వ నిధుల్ని దోచుకోవడం తప్ప పాఠశాలల అభివృద్ధికి చేసిందేమీ లేదు. మర్రిపూడి హైస్కూలులో త్వరలో అదనపు భవనాలు నిర్మిస్తామని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి డోలా హామీ ఇచ్చారు.

## రాజోలు ఎంపీపీ అకాల మరణంపై సీఎం చంద్రబాబు సంతాపం


అమరావతి (చైతన్య రథం): రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాసరావు అకాలమరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చేరిన శ్రీనివాసరావు చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. రాజోలు నియోజకవర్గంలో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కేతా శ్రీనివాస రావు కృషి చేశారని సీఎం కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీఎం... టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రజాస్వామ్యంపై దాడి

**- మహా టీవీ ఆఫీసుపై దాడికి మంత్రి లోకేష్ ఖండన**

అమరావతి (చైతన్యరథం): హైదరాబాద్‌లోని మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలన్నారు. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని మంత్రి లోకేష్ కోరారు. కథనాలు, ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు. ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. ఈ సందర్భంగా మహా టీవీ యాజమాన్యానికి మంత్రి లోకేష్ సంఘీభావం తెలియజేశారు.

# ప్రజాస్వామ్యాన్ని నుగ్గుచేసిన ఘనులు మీరే!



**అధికారాన్ని అడ్డంపెట్టుకుని అరాజకీయ యుద్ధంతో ప్రజాస్వామ్యం గొంతుకోసిన హంతకులు జగన్‌రెడ్డి, ఆయన ముఠానే. ఇప్పుడు దొంగలే దొంగ దొంగ అని గావుకేకలు పెడుతూ గవర్నర్ వద్దకు లగెత్తడం చూసి.. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు నవ్విపోతున్నారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించి.. ఏడు కొండలను ఐదు కొండలుగా చిత్రించి, పవిత్ర టీటీడీని ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చిన కరుణాకర్‌రెడ్డి.. బాబు పాలన ప్రకటించని ఎమర్జెన్సీ అంటూ వ్యాసాలు రాయడం ఆయన దివాళాకోరు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం. ఆయన ఎన్ని నీతివాఖ్యాలు వల్లించినా.. జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య ప్రియుడంటే నమ్మరుగాక నమ్మరు. సరికదా.. వైసీపీ అనధికార ఎమర్జెన్సీ ఘట్టాలను గుర్తు చేసుకుని మరింత అసహ్యించుకుంటారు.**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అబద్ధాల సాక్షిలో రాసిన వ్యాసం.. వైసీపీ వాస్తవ మానసిక స్థితికి అద్దం పడుతుంది. ప్రజాస్వామ్య విలువలకు వస్త్రాపహరణం చేసిన జగన్ రాక్షస మూక –ప్రజాస్వామ్యాన్ని కాపాడండంటూ నీతులు వల్లించడం.. దెయ్యాలు వేదాలు వల్లించడమే!

బురదగుంటలో పొర్లాడిన పందిపిల్ల ఇరుకు వంతెనపై వస్తుంటే –ఏనుగు ఎదురుపడిందట. ఎందుకొచ్చిన బురదనుకున్న ఏనుగు పక్కకు తొలగేసరికి.. తనను చూసి గజరాజే భయపడిందని ప్రచారం చేసుకుందట పందిపిల్ల. వైసీపీ వైఖరి తెలిశాక.. వ్యాసం చదివాక గురొచ్చిన చిన్నప్పటి కథ ఇది! తన విలువ, స్థాయి గ్రహించకుండా వైసీపీ చేస్తోన్న దుష్ప్రచారం ఇందుకు విరుద్ధంగా ఏమీ లేదు. వైసీపీ రాక్షస పాలనలో సాగిన గలీజు బూతుల రాజకీయం.. అణచివేతలు, దాడుల దౌర్జన్యకాండ, అక్రమ కేసులతో సాగించిన అప్రజాస్వామిక నిరంకుశ పాలన, మరో ఎమర్జెన్సీని తలపించిన ఘట్టాలను విస్మరించి.. నేడు గురివిందల నీతి వ్యాసాలు అచ్చేత్తడం సాక్షికే చెల్లింది. జాతరలో పొటేళ్ల తలలు నరికినట్టు 'రప్పా రప్పా నరుకుతామన్న' వ్యాఖ్యలు ఎవరు చేశారో ప్రజలకు తెలీంది కాదు. వైసీపీ దృష్టిలో అదే ప్రజాస్వామ్యం. ఐదేళ్లు అలాంటి పాలన సాగించినదుకే –రాష్ట్ర ప్రజలు వైసీపీ 'పంచప్రాణాలు' పీకేసి.. 11 చేతిలో పెట్టారు.

## ఎమెర్జెన్సీని మించిన నిర్బంధం జగన్ పాలన

జనాన్ని చంపుతామంటూ వేటకత్తులూ, గండ్రగొడ్డళ్లు పట్టుకొని వీరంగాలు వేసినోళ్లకు కితాబిచ్చి.. నరకుడు భాషను సమర్ధించినవారు ప్రజాస్వాయ్యవాదులా? జగన్ జమానాలోని ఐదేళ్ల అప్రజాస్వామిక పాలనను ప్రజలు మర్చిపోయారన్న భ్రమలో.. తామెంతో పవిత్ర పాలన సాగించామని చెప్పుకునే ప్రయత్నం చేస్తోంది జగన్ ముఠా! తామేది చెప్పినా పిచ్చిజనం పచిచగా నమ్మేస్తారన్న భ్రమలు ఇంకా వైసీపీని వీడటం లేదు. చంద్రబాబును కుప్పం వెళ్లకుండా అడ్డుకోవడం.. తిరుపతి ఎయిర్‌పోర్టులో గంటలపాటు నిర్బంధించడం.. అయ్యన్నపాత్రుడి కుమారుడి పెళ్లికి నర్సీపట్నం వెళ్తుంటే విశాఖపట్నంలో అడ్డుకోవడం.. అనపర్తి వెళ్తుంటే లారీలు అడ్డుపెట్టి ఇబ్బంది పెట్టడం.. ఉండవల్లి నివాసంనుంచి బయటికి రాకుండా గేట్లకు తాళ్లు కట్టడం... అంగళ్లులో అరాచకం సృష్టించి రాళ్లదాడులకు దిగడం.. నందిగామలో చంద్రబాబుపై రాళ్లదాడికి సాహసించడం.. చంద్రబాబు ఇంటిపైకే దాడికి దిగడం.. మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై దాడిచేసి విధ్వంసం సృష్టించడం.. హైకోర్టు అనుమతితో 'న్యాయస్థానం నుంచి దేవస్థానానికి' కార్యక్రమంలో పాల్గొన్న మహిళా రైతుల్ని నెల్లూరు జిల్లాలో కనీసం రోడ్డుపై అన్నం కూడా తినకుండా అడ్డుకోవడం, జనవాణి పేరిట విశాఖపట్నం వెళ్లిన పవన్ కల్యాణ్‌ను హొటల్‌నుంచి బయటికి రాకుండా అడ్డుకోవడం.. ఇప్పటం గ్రామానికి వెళ్తున్న పవన్‌పై పెట్టిన ఆంక్షలు.. హైదరాబాద్ నుంచి వస్తున్న పవన్‌ను రాష్ట్ర సరిహద్దుల్లో రోడ్డుపై కూర్చోబెట్టడం.. లోకేష్ యువగళం పాదయాత్రని అడుగడుగునా అడ్డుకొని ఇబ్బందులు పెట్టడం.. మూడు మీడియా వ్యవస్థలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం.. రెండు మీడియా వ్యవస్థల ప్రసారాలను ఏపీలో నిలిపెయ్యడం.. చట్టాన్ని చుట్టం చేసుకుని అర్ధరాత్రి సమయంలో ప్రతిపక్షనేత చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో పెట్టి వేధించడం.. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లలో మగ్గించడం... –ఇదంతా చెరిగిపోరిన చరిత్ర అనుకుంటే ఎలా? దారుణాతి దారుణాలను కళ్లారా చూసిన ప్రజలు విస్మరిస్తారా? ఈ ఘట్టాలు కావా.. –ఎమర్జెన్సీని మించిన నిర్బంధం. అబద్ధాల సాక్షిలో తప్పుల కుప్పలను పోగుపెట్టిన కరుణాకరరెడ్డి దీనికి సమాధానం చెప్పగలరా?

## జగన్ స్వామ్యంలో జనం జీవచ్ఛవం

అధికారాన్ని అడ్డంపెట్టుకుని అరాజకీయ యుద్ధంతో ప్రజాస్వామ్యం గొంతుకోసిన హంతకులు జగన్‌రెడ్డి, ఆయన ముఠానే. ఇప్పుడు దొంగలే దొంగ దొంగ అని గావుకేకలు పెడుతూ గవర్నర్ వద్దకు లగెత్తడం చూసి.. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు నవ్విపోతున్నారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించి.. ఏడు కొండలను ఐదు కొండలుగా చిత్రించి, పవిత్ర టీటీడీని ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చిన కరుణాకర్‌రెడ్డి.. బాబు పాలన ప్రకటించని ఎమర్జెన్సీ అంటూ వ్యాసాలు రాయడం ఆయన దివాళాకోరు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం. ఆయన ఎన్ని నీతివాఖ్యాలు వల్లించినా.. జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య ప్రియుడంటే నమ్మరుగాక నమ్మరు. సరికదా.. వైసీపీ అనధికార ఎమర్జెన్సీ ఘట్టాలను గుర్తు చేసుకుని మరింత అసహ్యించుకుంటారు. ఐదేళ్లు ప్రజాస్వామ్య విలువలను బహిరంగంగా బలిచ్చిన ఘనులు వైసీపీలు. గత ఐదేళ్లు అనైతికమైన, అప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రతిపక్షాలను అణగదొక్కి.. ఆంధ్రప్రదేశ్ సర్వసత్తాక రాజ్యానికి తానే చక్రవర్తిగా భావించి.. ఐదేళ్లు తెలుగుదేశం పార్టీని మట్టుబెట్టే లక్ష్యంతో పాలన సాగించడం జగన్‌కే చెల్లింది. ఆనాడు రాష్ట్రంలో సాగిన రాజకీయదాడులు ప్రజాస్వామ్యవాదుల్ని నిచ్చేష్టులను చేశాయి. జగన్ స్వామ్యంలో జనస్వామ్యం జీవచ్ఛవమే అయ్యింది. రాజకీయాన్ని భ్రష్టుపట్టించి.. ప్రజాస్వామ్యాన్ని మేడిపండుగా మార్చినవారే ప్రజాస్వామ్యవాదులుగా మార్కెట్ చేసుకునే ప్రయత్నం రాష్ట్రానికే తలవొంపులు. అసలు ప్రజాస్వామ్యమన్న పదం పలకడానికి అర్హత ఉన్నదా మీకు? చట్టబద్ధ పాలనకు సమాధికట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యమన్న పదానికి అర్థం లేకుండా చేసిందే వైసీపీ. ఏ నియంత పాలనలోనూ కనిపించని దౌర్జన్యకాండ ఆంధ్రలో జగన్ హయాంలోనే సాగింది. జగన్ పాలనలో హింస రాజ్య విధానంగా మారింది. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన పాలనా యంత్రాంగాన్ని తన స్వార్ధ రాజకీయానికి రాళ్ళెత్తే కూలీలుగా మార్చింది వైఎస్ జగన్ సారథ్యంలోని వైసీపీ కాదా?

## ప్రశ్నిస్తే సంకెళ్లు.. నిలదీస్తే జైళ్లన్న చందాన పాలన

జగన్ పాలనలో రాష్ట్రంలో చట్టాలు, శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయి. చట్టం, న్యాయం, ధర్మం, నైతికత, ప్రజాసామ్యం, రాజ్యాంగం విలువలతో నాకు సంబంధం లేదు. నేను చేసిందే చట్టం. చెప్పిందే న్యాయం అన్న చందంగా నిరంకుశ పాలన సాగించింది జగనే. మా నిర్ణయాలు కాదంటే సహించం. రాజ్యాంగమైనా, ప్రజాస్వామ్యమైనా, మీడియా అయినా, ప్రతిపక్షాలైనా.. ప్రజలైనా మా వెనక నడవాల్సిందే. మాకునచ్చిన విధంగా వ్యవహరించకపోయినా, మాకు అనుకూలంగా తీర్పులు రాకపోయినా సహించేది లేదన్న విధంగా వ్యవహరించారు. అధికారానికి ముఠా రాజకీయం జోడించి పులివెందుల ఫ్యాక్షనిజాన్ని రాష్ట్రవ్యాప్తంచేసి రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారు. జగన్ కక్ష రాజకీయం జడలువిప్పి నాట్యమాడింది. జగన్ పాలనలో పోలీస్ స్టేషన్లు వైసీపీ కార్యాలయాలుగా మారిపోయాయి. ఆయన పాలనలో హింస రాజ్యవిధానమైంది. దేశవ్యాప్తంగా అంబేద్కర్ రాజ్యాంగం అమలైతే, ఆంధ్రలో జగన్‌రెడ్డి రాజ్యాంగం కళ్లు తెరిచింది. చరిత్రలో చాలామంది నియంతల గురించి రాష్ట్ర ప్రజలు చదువుకుని ఉంటారు. కానీ, జగన్‌రెడ్డి రూపంలో సరికొత్త నియంతను కళ్లచూశారు ఆంధ్ర ప్రజలు. జగన్ తనచుట్టూ ఖాకీ కోట కట్టుకున్నారు. పోలీసు సాయంతో ప్రజాస్వామ్యంపై ఉక్కుపాదం మోపారు. తనలోని అరాచకత్వాన్ని విశృంఖలంగా ప్రదర్శించారు. ఏపీలో ప్రజాస్వామ్యం పోలీసు బూటుకాళ్ల కింద నలిగిపోయిందనడం అతిశయోక్తి కాదు. బ్రిటీష్ కాలంలోనూ కనీవినీ ఎరుగనంతటి స్థాయిలో పోలీసుల దుర్మార్గాలు జగన్ జమానాలో పెచ్చురిల్లాయి. రాష్ట్రంలో భయానక పరిణామాలు చూసిన ప్రజలు.. కిరాతక పాలనను ఈసడించుకున్న సందర్భాలు కోకొల్లలు. అక్రమ కేసులు, గృహనిర్బంధాలు, కక్షసాధింపులతో జర్మనీ నాజీల దురాగతాలను కళ్లకు కట్టింది జగన్ పాలన.

ప్రతిపక్షాల ప్రజా పోరాటాలను పోలీసులతో అణచి వెయ్యడం అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలు కాక మరేమిటి? ప్రభుత్వం మద్దతుతోనే నిర్భంధం, అణచివేతలు, రౌడీయిజం తారాస్థాయికి చేర్చింది జగన్‌రెడ్డే. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలవుతోందా? అని హైకోర్టు పదే పదే గర్హించడమంటే.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పౌరహక్కులను, భావప్రకటనా స్వేచ్ఛను కాలరాసి రాష్ట్రంలో అరాచకానికి, అశాంతికి తెరలేపిందే జగన్‌రెడ్డి పాలన. ప్రజాస్వామ్యాన్ని బహిరంగంగా బలిచ్చిన జగన్‌రెడ్డి, ఆయన ముఠా.. ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడండంటూ ఎంతగగ్గోలు పెట్టినా, ప్రకటించని ఎమెర్జెన్సీ అంటూ ఎన్ని తప్పుడు కథనాలల్లినా.. చరిత్రను చెరిపేయలేరు. మీరు ప్రజాస్వామ్యవాదులంటే రాష్ట్రం నమ్మదు. జగన్‌రెడ్డి, ఆయన ముఠా ఇది గుర్తెరగాలి!



**- నీరుకొండ ప్రసాద్**

# అమృత్ స్కీమ్ ద్వారా తాగునీటి పైప్‌లైన్లు

**- టిడ్కో ఇళ్లు త్వరలో పూర్తి చేస్తాం**

**- పురపాలక మంత్రి నారాయణ**

అమరావతి (చైతన్యరథం): అమృత్ స్కీమ్ ద్వారా తాగునీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ తెలిపారు. మున్సిపల్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమీక్ష అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014-19 మధ్య కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రూ.5,800 కోట్ల ఏఐఐబీ నిధులు, రూ.3000 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు ఆమోదం వచ్చిందని వెల్లడించారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కరించి మళ్లీ నిధులు తీసుకొస్తున్నామన్నారు.




ఆయా నిధులకు రాష్ట్ర వాటా ఇచ్చేలా ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అమృత్ స్కీమ్ ద్వారా తాగునీటి పైప్‌లైన్ పనుల కోసం శుక్రవారం టెండర్లు పిలిచామని తెలిపారు. ఈ పనులు పూర్తయితే 85 శాతం ప్రతి ఇంటికీ నేరుగా నదులు, కాలువల ద్వారా నీరు అందుతుందన్నారు. ఏఐఐబీ నుంచి రూ.5350 కోట్లకు సంబంధించిన పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు.

2014- 19 మధ్యలో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖ ప్లాంట్లలో 2800 టన్నుల చెత్త నుంచి విద్యుత్ తయారు చేస్తున్నారని.. నెల్లూరు, రాజమహేంద్రవరం ప్లాంట్లకు టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలో ప్లాంట్ల ఏర్పాటుకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఈ ప్లాంట్లు పూర్తయితే 7500 టన్నుల చెత్త రోజూ విద్యుత్ తయారీకి వెళ్లి పోతుందని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన 500 టన్నుల చెత్తను వివిధ రూపాల్లో సేకరిస్తామని చెప్పారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ కోసం కంపాక్టర్లు, స్వీపింగ్ మెషీన్ల కొనుగోలు కోసం రూ.225 కోట్లు కేటాయించామని ప్రకటించారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆహార ధాన్యాల సేకరణ మరింత పెంచాలి

**- ఎఫ్‌సీఐ ఏపీ కమిటీ చైర్మన్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తయ్యే ఆహార ధాన్యాల సేకరణను మరింత పెంచాలని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)ని టీడీపీపీ నేత, ఎఫ్‌సీఐ ఏపీ కమిటీ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. గత ఏడాది నిర్దేశిత లక్ష్యంలో సగం కూడా సేకరించలేదన్నారు. విజయవాడలో శనివారం ఎఫ్‌సీఐ, పౌరసరఫరాల శాఖతో సంయుక్తంగా రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎఫ్‌సీఐ గోదాముల్లో మిగిలిన ఖాళీ ప్రదేశాన్ని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు కేటాయించాలని కోరారు. ఏపీకి సంబంధించి పౌరసరఫరాల శాఖతో 2017 నుంచి ఎఫ్‌సీఐ కలిసి పని చేస్తోందన్నారు. ఎఫ్‌సీఐ గోడౌన్లకు వచ్చే బియ్యం నాణ్యతను పెంచడంతో పాటు, స్టోరేజీ కెపాసిటీ మరింత పెంచాలన్నారు.

## వంశీకి హైకోర్టు బెయిల్‌పై సుప్రీంకోర్టుకు ప్రభుత్వం



అమరావతి (చైతన్యరథం): గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఇచ్చిన బెయిల్‌పై సుప్రీంకోర్ట్‌కు వెళ్లాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్ట్‌లో ఉన్న అడ్వకేట్ ఆన్ రికార్డ్స్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2019 నుంచి 2024 వరకు గన్నవరం నియోజకవర్గంలో జరిగిన మట్టి అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ నివేదిక మేరకు ఏపీ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఏసీబీ నమోదు చేసిన ఈ కేసులో వంశీకి హైకోర్ట్ బెయిల్ ఇచ్చింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. మట్టి అక్రమ తవ్వకాలతో ప్రభుత్వానికి రూ.195 కోట్లు నష్టం జరిగిందని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఇంతటి భారీ నష్టం కలిగిన కేసులో హైకోర్ట్ బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

### సుపరిపాలనలో తొలి అడుగుపై..

## నేడు ఎన్టీఆర్ భవన్‌లో ప్రత్యేక సమావేశం




మంగళగిరి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అద్వితీయ విజయాల నేపథ్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. కూటమి విజయాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 'ఇంటింటికి ప్రచారం' నిర్వహించే కార్యక్రమాలపై ఆదివారం తెలుగుదేశం పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తోంది. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి పార్టీ జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారు. సమావేశంలో ప్రధానంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, రానున్న సంస్థాగత ఎన్నికల నిర్మాణం, సుపరిపాలన తొలి అడుగు పేరిట ఇంటింటికీ ప్రచారం నిర్వహించే కార్యక్రమాలపై చర్చించడంతోపాటు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, నియోజకవర్గాల అబ్జర్వర్లు సుమారు 400మంది వరకూ హాజరుకానున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగత ప్రసంగంతో ప్రారంభమయ్యే సమావేశం సాయంత్రం 4 గంటలకు జాతీయాధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగంతో ముగుస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎంపీ శ్రీ భరత్, మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, జగన్‌మోహన్‌నాయుడు అజెండా అంశాలపై ప్రసంగిస్తారు. భోజన విరామం అనంతరం జరిగే సమావేశ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్ కూటమి ప్రభుత్వ పాలన విజయాలపై ప్రసంగిస్తారు.

# సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు






సింగపూర్ (చైతన్యరథం): సింగపూర్‌లో శనివారం తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వెంపటి మాధవనాయుడు హాజరయ్యారు.

ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ సామాజిక, రాజకీయ, ఆర్థిక సంస్కరణలకి నాంది పలికిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ బాటలోనే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆ సంస్కరణలను మరింత ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ఈరోజు గ్రామాల్లో ఇంతమంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తయారుకావటానికి సీఎం చంద్రబాబు ముందుచూపే కారణమన్నారు. వెంపటి మాధవనాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని, సినీరంగంలో ఆయన సాధించిన విజయాలని వివరించారు. కాగా కార్యక్రమం నిర్వహించిన తీరుని ముగ్గురు అతిథులు కొనియాడారు.ఎన్ఆర్ఐలు రాష్ట్ర పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి 1000 మంది పైగా ఎన్టీఆర్ అభిమానులు హాజరయి విజయవంతం చేశారు.

చైతన్యరథం

# రూ.1.20 కోట్లకు సజ్జల అనుచరుల మోసం



- మెడికల్ సీటు ఇప్పిస్తామని టోకరా
- డబ్బు అడిగితే చంపుతామని బెదిరింపులు
- ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు
- వైసీపీ భూకబ్జాకు డిప్యూటీ కలెక్టర్ అండ
- అర్జీలు స్వీకరించిన పల్లా, అనురాధ, హోంమంత్రి అనిత, అనగాని, అశోక్‌బాబు



మంగళగిరి (చైతన్యరథం): తన కుమారుడికి మెడికల్ సీటు ఇప్పిస్తానని సజ్జల రామకృష్ణారెడ్డి అనుచరులు అడపా ప్రేమ్‌చం ద్, గుత్తుల అవినాష్, కె.బాలరెడ్డి తమ వద్ద రూ.1.20 కోట్లు నగదు తీసుకుని మోసం చేశారని గుంటూరు జిల్లా తాడేపల్లి మం డలం కుంచనపల్లి గ్రామానికి చెందిన మన్నే సుబ్బారావు ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజావినతుల కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. ఆ డబ్బులు తిరిగి అడిగితే సజ్జలకు ఇచ్చామని..ఆయన ఇస్తేనే ఇస్తా మని లేకుంటే ఏం చేసుకుంటారో చేసుకోండని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వ హించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పరుచూరి అశోక్‌బాబు, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కె.కె.చౌదరి అర్జీలు స్వీకరించారు.

### డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా దందా

తాము కొనుగోలు చేసిన భూములను వైసీపీ కబ్జాదారులతో కుమ్మక్కై డిప్యూటీ కలెక్టర్ దొంగ రిజిస్ట్రేషన్‌కు సహకరించారని డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, బోళ్ల రాజశేఖర్‌రెడ్డి, మల్లిపెద్దు హరి కృష్ణలపై చర్యలు తీసుకోవాలని తెనాలికి చెందిన అంచే నాగలక్ష్మి ఫిర్యాదు చేశారు.

2009లో చనిపోయిన వ్యక్తి పేరుతో దొంగ ఆధార్ తీసుకు ని 2019లో ఫేక్ రిజిస్ట్రేషన్ చేసి తమ పొలాన్ని విక్రయించారని దీనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాపట్ల జిల్లా కొల్లూ రు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన నాగబస వపూర్ణ విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశం కార్యకర్త అయిన తన భర్తను నడిరోడ్డుపై వైసీపీ రౌడీమూకలు అతి కిరాతకంగా చంపినా పోలీసులు అసలు నిందితులను ఇంకా అరెస్ట్ చేయలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. నర్రెడ్డి రవీంద్రారెడ్డి, తలారి బోగాదన్న, బెలుకూరి రాజులు ఇంకా బయటే తిరుగుతున్నారని వివరించింది.

బోసుకొండ రాధాకృష్ణ అనే వ్యక్తి తమ వద్ద రూ.2 కోట్లకు పైగా డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నా డని కాకినాడకు చెందిన వీటీ రాయుడు ఫిర్యాదు చేశారు. అతని పై చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలని అభ్యర్థించారు.

సాయికిరణ్ హైబ్రీడ్స్ సీడ్స్ వారు తన వద్ద జూట్ విత్తనాలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని బాపట్ల జిల్లా యుద్దనపూడి మండలం పోలూరు గ్రామానికి చెంది న చెరుకూరి వీరయ్య ఫిర్యాదు చేశాడు.

### వైసీపీ మాజీ సర్పంచ్ భూ ఆక్రమణ

వైసీపీ మాజీ సర్పంచ్ తమ భూమిని ఆక్రమించుకున్నాడని కర్నూలు జిల్లా పెద్దకుడుబూరు మండలం పరమానుదొడ్డి గ్రామా నికి చెందిన ఎస్.గంగానాయక్ ఫిర్యాదు చేశాడు.

గత ఎన్నికల్లో వైసీపీ తరపున తన కొడుకు ప్రచారానికి వెళ్లలేదని దారుణంగా హతమార్చి యాక్సిడెంట్‌గా చిత్రీకరించా రని గుంటూరు జిల్లా పెద్దపలకలూరు గ్రామానికి చెందిన కారసా ని వెంకటరత్నం ఫిర్యాదు చేశారు. తన కుమారుడి మరణంపై విచారణ చేపట్టి వాస్తవాన్ని బయటపెట్టాలని కోరారు.

సూపర్ మార్ట్ బిజినెస్ ఫ్రాంచేజ్ ఇస్తానని తన వద్ద రూ.25 లక్షలు తీసుకుని కొప్పోలు వెంకటగోపికృష్ణ ఫణికుమార్ అనే వ్యక్తి తనను మోసం చేసి వెళ్లిపోయాడని పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం తొండపి గ్రామానికి చెందిన పోతుగంటి నరసింహారావు ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకుని తనకు డబ్బులు ఇప్పించాలని కోరారు.







# హిందూ ఆలయాల అభివృద్ధికి చర్యలు

- వైసీపీ హయాంలో దాడులు జరిగినా చర్యలు లేవు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- ఆలయ సన్నిధిలో సిమెంట్ రోడ్డు ప్రారంభం




కొండపి/మర్రిపూడి (చైతన్యరథం): హిందూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా మర్రిపూడిలో పృధులగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును శనివారం మంత్రి ఆయన ప్రారంభించారు. అనంతరం కొండపై ఆలయంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు. దేవాలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కొండ కింద మీడియాతో మాట్లాడుతూ హిందూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వైసీపీ హయాంలో దేవాలయాలపై దాడులు జరిగినా చర్యలు లేవు. అన్ని మతాలకు గౌరవం, అన్ని కులాల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్ర ద్రోహి బొత్స

- ❑ ఐదేళ్లూ వాటాలు వేసుకుని భూ దోపిడీ
- ❑ వచ్చిన పరిశ్రమలను తరిమేశారు
- ❑ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి



మంగళగిరి (చైతన్యరథం): సొంత లాభమే అజెండాగా రాజకీ యాలు చేసే వైసీపీ నేత బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వ ప్రజా రంజక పాలనపై విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు మండిపడ్డారు. పేరుకే ఉత్తరాంధ్ర నాయకుడు, వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమను కూడా ఉత్తరాంధ్ర జిల్లాలకు తీసుకొచ్చిన దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వంలో టీసీఎస్, కాగ్నిజంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను సీఎం చంద్రబా బు ఉత్తరాంధ్రకు తీసుకొస్తే.. మీరు భూ కబ్జారాయుళ్లను, దోపిడీ దారులను ఉత్తరాంధ్రకు తీసుకొచ్చారు. బొత్స సత్యనారాయణ రాజకీయ జీవితంలో ఒక్క మంచి కూడా ఉత్తరాంధ్ర ప్రజల కోసం చేయలేదు. పైగా గత టీడీపీ హయాంలో వచ్చిన అనేక పరిశ్రమ లను అధికారంలోకి వచ్చిన వెంటనే తరిమేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాటాలు వేసుకుని వైసీపీ నేతలు భూ దోపిడీ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని అటకె క్కించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్‌ను అడ్డుకున్నారు. రుషికొం డను బోడిగుండు చేశారు. ఇవన్ని బొత్స సత్యనారాయణ మరిచి పోయినట్టు ఉన్నారు. కేవలం కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే వైసీపీకి, జగన్‌రెడ్డికి వచ్చిన విద్య. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కూటమి ప్రభు త్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసింది. 80 శాతం భోగా పురం ఎయిర్ పోర్టు పనులు పూర్తి చేశాం. విశాఖ ఉక్కు పరిశ్ర మను, విశాఖ రైల్వే జోన్‌ను సాధించాం. కుల, మత, ప్రాంతా లనే తారతమ్యం లేకుండా సీఎం చంద్రబాబు పాలన చేస్తున్నా రు. రాజధాని అమరావతిలో రూ.లక్ష కోట్ల విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయి. రాయలసీమను పారిశ్రామిక హబ్ గా, ఉత్తరాంధ్రను ఐటీ సెజ్‌గా మార్చేందుకు అహర్నిశలు శ్రమి స్తున్నారు. పరామర్శల పేరుతో విధ్వంసాలు సృష్టిస్తున్న జగన్‌రె డ్డికి అధికారం పోయినా ఇంకా బుద్ధిరాలేదని హితవుపలి కారు. ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన వైసీపీ నాయకులు రాజకీ య ఉనికి కోసం దిక్కుమాలిన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

# మచిలీపట్నంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తాం

*- రూ.165 కోట్లతో పనులకు ప్రతిపాదనలు: ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర*

మచిలీపట్నం(చైతన్యరథం): మచిలీపట్నం నగరంలో రూ. 165 కోట్లతో ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం మురుగు నీటి వ్యవస్థను మెరుగుపరిచి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం నగరంలోని మునిసిపల్ కార్యాలయం పక్కనే 17వ డివిజన్లో రూ.35.16 లక్షలతో నిర్మిస్తున్న మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురపాలక సంఘ కార్యాల యం పక్కనే ఉన్న రహదారి దాదాపు 10 డివిజన్లకు వెళ్లే అతి ముఖ్యమైన రహదారి.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అది ఆక్రమ ణలకు గురై రాకపోకలకు చాలా ఇబ్బంది పడ్డారు. రాజు గారి సెంటర్ వద్ద బారికేడ్లు కూడా ఏర్పాటు చేశారు..తమ ప్రభుత్వం వచ్చాక ఆ బారికేడ్లను తొలగించాం. పురపాలక సంఘ కార్యాల యం పక్కన ఉన్న ఆక్రమణలను కూడా తొలగించాం. దీంతో వాటి కింద ఉన్న పెద్ద మురుగునీటి కాలువ బయటపడింది. ఈ రహదారి 40 అడుగులతో ఉందని రెండు వైపులా మురుగునీటి కాలువలను కాంక్రీట్‌తో నిర్మించి మంచి రహదారులు ఏర్పాటు చేసి మొక్కల పెంపకంతో ఆదర్శ వీధిగా తీర్చిదిద్దుతామన్నారు. మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకుం టామ ని తెలిపారు. వచ్చే ఒకటిన్నర నెలలోగా మురుగునీటి



కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వ కాలంలో వెనక్కు వెళ్లిన కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం నిధులు 73 కోట్లు తమ ప్రభుత్వం తిరిగి తెప్పించిందన్నారు. జెడ్పీ సెంటర్లో ఉన్న బడ్డీ కొట్లు ఆక్రమణలను తొలగించి ఆ ప్రాం తంలో రూ.2.75 కోట్ల వ్యయంతో పచ్చదనం పెంచుతున్నట్లు చెప్పారు.

**డంపింగ్ యార్డును పార్కుగా తీర్చిదిద్దుతాం**

గత సంవత్సరం అక్టోబరులో ముఖ్యమంత్రి మచిలీప ట్నంలో పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నగరం లోని డంపింగ్ యార్డ్‌లో ఉన్న చెత్త తొలగించేందుకు రూ.2.25 కోట్లతో కంపాక్టర్లను తెప్పించి గుంటూరుకు తరలిస్తున్నామ న్నారు. వచ్చే అక్టోబరు రెండున గాంధీ జయంతి నాటికి ఆ డంపింగ్ యార్డ్‌ను స్వచ్ఛ ఆంధ్ర సుందరమైన పార్కుగా తీర్చిది ద్దుతామన్నారు. మురుగునీటి వ్యవస్థను బాగుపరిచేందుకు రూ.165 కోట్లు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పం పామని ఆ నిధులు రాగానే సుందరీకరణ పనులు చేపడతామ న్నారు. ఓడరేవు రహదారి వెడల్పు పనులు కూడా చేపడతామని వివరించారు. ఇటీవల ఎక్కడ చూసినా మన బందరు మసూల బీచ్ ఉత్సవాల చర్చే జరుగుతోందని, త్వరలో నగరం పర్యాటక కేంద్రంగా మారబోతోందని వివరించారు. ఆంధ్ర బ్యాంకు వ్యవ స్థాపకులు డాక్టర్ పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణా నికి భూమి కేటా యించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోనేరు సెంటర్‌లో స్వాతంత్ర సమరయోధులు తోట నరసయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డివిజన్ కార్పొరేటర్ సమతా కీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు కుంచే నాని, ఇలియాస్ బాషా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కళ్లుండీ చూడలేని కబోధులు వైసీపీ నాయకులు

*రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో హాస్యాస్పదం: మంత్రి వాసంశెట్టి మండిపాటు*

రామచంద్రపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించే స్థాయి, నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో కార్యక్రమాన్ని తప్పుబట్టారు. ఈ కార్యక్రమం అత్యంత హాస్యాస్పదమన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయనందుకే ఆయనను ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు. జగన్ ఇంకా తానే సీఎం అనే భ్రమలోనే ఉన్నారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలు అమలు చేయలేదు. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, వికలాంగుల పింఛన్ల పెంపు, ప్రత్యేక హోదా, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదో జగన్ చెప్పాలి. జగన్ ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారు. కమీషన్ల కోసం అమరరాజా, కియా అనుబంధ పరిశ్రమలు, జాకీ వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ లు అంటూ వారికి ఒక్క రూపాయి రుణం కూడా



మంజూరు చేయలేదు.. ఎస్సీలకు సంబంధించి 26 పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు, గాని ఒక్క పైసా కూడా ఆ కార్పొరేషన్‌లకు కేటాయించలేదు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని జగన్..ఎన్నికల్లో నేను మంచి చేశాను అనుకుంటే ఓటు వేయండి అంటూ ప్రజల్లోకి వెళ్లారు.. వైనాట్ 175 అన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించలేదు. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను అంత దారుణంగా చీదరించుకున్నా బుద్ధి లేకుండా రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం చేపట్టడం హాస్యాస్పదం. వైసీపీ వాళ్ళ పరిస్థితి నూతిలో కప్పల మాదిరిగా ఉంది. వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. ఇకనైనా మారండి. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ కోసం జగన్ ఓదార్పు యాత్ర చేస్తున్నారు. ఓదార్పు యాత్ర వికటించి చనిపోయిన సింగయ్య కుటుంబాన్ని మాత్రం జగన్ పరామర్శించలేదు. తల్లిని, చెల్లిని ఇంట్లోంచి బయటకు నెట్టేసిన జగన్ కు మానవత్వం ఎక్కడ ఉంటుంది. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం. ఏడాది కాలంలో ఎన్నో హామీలు అమలు చేసాం. సూపర్ 6 హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకంపై జగన్ వెకిలిగా మాట్లాడారు. నేడు 67 లక్షల మందికి పైగా తల్లులకు వారి ఖాతాల్లో నగదు జమ చేసి చూపించాం. అన్నదాత సుఖీభవ త్వరలోనే అమలు చేస్తాం. ఆగస్టునుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేస్తాం. సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే సమాంతరంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొస్తూ అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నాం. వైసీపీ నేతలు కళ్లుండీ చూడలేని కబోధుల్లా తయారయ్యారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గురుకుల పాఠశాల టీచర్ మృతి పట్ల మంత్రి డోలా సంతాపం

**- కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

అమరావతి (చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో గురుకుల పార్ట్ టైం టీచర్ వీరకుమారి మృతి చెందడం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



కృష్ణాజిల్లా బల్లిపర్రు డా. బీఆర్ అంబేద్కర్ గురుకులంలో పార్ట్ టైం టీచర్ వీరకుమారి శుక్రవారం పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

ఈ విషయం తెలుసుకున్న మంత్రి డోలా శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. వీర కుమారి మృతి బాధాకరం అన్నారు. ఆమె మృతి విద్యార్థులకు తీరని లోటు. AP SWREIS నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చి వీరకుమారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

వీర కుమారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి డోలా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సీఎం చంద్రబాబు నిర్ణయాలు దేశ ప్రగతికే మార్గదర్శకం

**- నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**- అమెరికాలో ఘనంగా ఏడాది పాలన అభినందన సభ**

వాషింగ్టన్ (చైతన్యరథం): సీఎం చంద్రబాబు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు దేశ ప్రగతికే మార్గదర్శకంగా మారాయని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ మెట్రో ప్రాంతంలో శుక్రవారం భాను మాగులూరి అధ్యక్షతన కూటమి ప్రభుత్వ ఏడాది పాలన అభినందన సభ జరిగింది. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ సాంకేతిక విద్యకు సీఎం చంద్రబాబు పెద్దపీట వేసినందునే తెలుగు ప్రజలకు అమెరికాలో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి ఎన్ఆర్ఐలు చేసిన కృషి మరవలేనిదన్నారు. కొందరు ప్రవాసాంధ్రులు ఇక్కడనుండి, మరి కొందరు రాష్ట్రానికి వచ్చి వివిధ రూపాలలో వారి వంతు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు.

తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ.. రాజధాని అమరావతి అభివృద్ధిలో ఎన్నారైలంతా భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి మనవంతు సహకారం అందిస్తే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.

గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. ఏపీలో తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవాసాంధ్రులు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పీ-4లో ప్రవాసులంతా భాగస్వాములవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కూల్చివేతలే తప్ప నూతన కట్టడాలు ఏమీలేవు. ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని శిథిలాల నుండి శిఖరం వైపు నడిపిస్తోందన్నారు.



భాను మాగులూరి మాట్లాడుతూ.. చంద్రబాబు దార్శనికత వల్ల గతంలో సాంకేతిక రంగంలో నైపుణ్యం సాధించి గ్రామీణ స్థాయినుండి లక్షలాది మంది ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని రాణిస్తున్నారన్నారు. యువత భవితే రాష్ట్రప్రగతి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చింతా సతీష్, రమేష్ ఆవిరినేని, రంజిత్ కోమటి, ఎండూరు సీతారామారావు, హనుమంతరావు కూచి, చామర్తి శ్రావ్య, కిషోర్ జాస్తి, చెరుకూరి ఇందుశేఖర్, నంబూరి చంద్రనాథ్, బండి సత్తిబాబు, చిట్టెల సుబ్బారావు, బూర్ల రామకృష్ణ, వసపర్తి నాగిరెడ్డి, వనమా లక్ష్మీనారాయణ, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నిమ్మాడ క్యాంప్ కార్యాలయం కిటకిట

- జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు
- సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్న మంత్రి అచ్చెన్న
- జూలై 2 వంశధార సాగునీరు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు



టెక్కలి (చైతన్యరథం): జిల్లా కోటబొమ్మాలి మండలం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీగా తరలి వచ్చి వినతులు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు బారులు తీరారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలతో పాటు, తమ పిల్లలు చదువుకునేందుకు ప్రభుత్వ, కళాశాల్లో, వసతి గృహాల్లో ప్రవేశాం కల్పించాలని వినతి పత్రాలు అందజేశారు. జిల్లా మత్స్యకార సంఘం ఎన్నికలు నిర్వహించాని పలువురు మత్స్యకారులు వినతపత్రం అందజేశారు. నూతన నివాసాలు మంజూరు చేయాలని, నూతన పింఛన్లు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున వినతలు అందించేవారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లకు సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని కోరారు.

### విత్తనాలు, ఎరువులతో సంసిద్ధంగా ఉండండి

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు ఎటుంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రైతులు ఖరీఫ్ సాగుకోసం అవసరమైన విత్తనాలు సాకాలంలో అందించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రైతుసేవా కేంద్రాల వద్ద రైతులు బారులు తీరకుండా నిరంతరాయంగా వారికి అవసరమైన విత్తనాలు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతో సంతోషంగా ఉందని, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్నివిధాల సహకారం అందిస్తుందన్నారు. అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే ఎరువులు, విత్తనాలు అందించడానికి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

### జూలై 2 వంశధార సాగునీరు విడుదల

జిల్లాలో ఖరీఫ్ రైతాంగానికి అవసరమైన పూర్తస్థాయిలో సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఖరీఫ్‌కు రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటిపారుదల శాఖ అధికారుతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జిల్లాలో అత్యధిక సాగు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవసరైన సూచనలు సలహాలు అందించాలన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో వంశధార కుడి ఎడమ కాలువా ఆయకట్టు నుంచి సాగునీరు రైతులకు జూలై 2వ తేది నుంచి నీరు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముందుగా రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు పెంచి శివారు ప్రాంతాలకు సైతం నీరు చేరేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందుగా చెరువులను నీటితో నింపాలని సూచించారు. వ్యవసాయ పనులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట అత్యవసర మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. కాలువాల ద్వారా నీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రదేశాల్లో ఉంటే వాటిని తక్షణమే తొలగించి సజావుగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గొట్టా బ్యారేజీలో ఇప్పటి వరకు 1400 క్యూసెక్కులు నీరు నిల్వ చేయడం జరిగిందని మంత్రికి నీటిపారుదలశాఖ అధికారులు వివరించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు స్వర్ణకుమార్, శేఖర్‌రావు, శ్రీధర్ తదితరులు పాల్లొన్నారు.

# గ్రామీణ రోడ్ల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



శ్రీకాకుళం (చైతన్యరథం): గ్రామీణ రోడ్ల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. లింగాలవలస నుంచి ఉసిరికిజోల వరకు నిర్మించిన బీటీ రోడ్డు, శ్రీముఖలింగం రోడ్డు నుంచి పంగవానిపేటకు నిర్మించిన సీసీ రోడ్డు, యలమంచిలి, అక్కురాడ వద్ద నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. స్థానికంగా ఓ కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లకు కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రం సహకారంతో కోట్లాది రూపాయల ఉపాధి హామీ నిధులతో రోడ్ల పనులు చేపట్టామన్నారు.

# నర్సీపట్నం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు: స్పీకర్ అయ్యన్న

- రూ.82 లక్షలతో కొనుగోలు చేసిన ఆధునిక చెత్తవాహనం, ట్రాక్టర్లను ప్రారంభించిన స్పీకర్





నర్సీపట్నం (చైతన్యరథం): నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మున్సిపాలిటీనీ అభివృద్ధి పథంలో నిలబెడతామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. నర్సీపట్నం తహశీల్దారు కార్యాలయం వద్ద రూ.82లక్షలతో కొనుగోలు చేసిన ఆధునిక చెత్తవాహనం, ట్రాక్టర్లను స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం మున్సిపాలిటీ 65 వేల జనాభాతో రెండో స్థానంలో ఉందని చెప్పారు. పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా మారినప్పటికీ చెత్త నిర్మూలనకు అవసరమైన సదుపాయాలు అప్పటివరకు అందుబాటులోకి రాలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నిధులను అనవసర పనులకు వాడుతూ, అవినీతికి పాల్పడిన విషయాలను స్పీకర్ వివరించారు. తహశీల్దారు కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు చేపట్టిన కాలువ పనుల్లో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ కోరగా, కోటి రూపాయల అవినీతి బయటపడిందని, సంబంధిత కాంట్రాక్టర్ వద్ద నుంచి రికవరీ చేయాలని ఆదేశించగా ఇంకా పూర్తికావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన జంపా సురేంద్రను నర్సీపట్నానికి తీసుకువచ్చి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఉత్తరవాహనిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్తను తరలించే చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిందాల్ సంస్థకు ఇప్పటివరకు 400 టన్నుల చెత్తను తరలించామని, ఆ సంస్థ విద్యుత్ తయారీలో దీనిని వినియోగిస్తుందని తెలిపారు. తాజాగా రూ.52 లక్షలతో కొత్త చెత్త వాహనం, రూ.30 లక్షలతో రెండు ట్రాక్టర్లు, రూ.8లక్షలతో తోపుడు బండ్లు, డస్ట్‌బిన్‌లు కొనుగోలు చేసినట్టు తెలిపారు. కాలువల్లో చెత్త తొలగింపుకు జేసీబీ కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు 60 శాతం వీధి లైట్లు పనిచేయని స్థితిలో ఉండగా, ఇప్పటి వరకు 1,750 వీధి లైట్లు ఏర్పాటు చేశామని వివరించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డులో ఉన్న 6,300 టన్నుల చెత్తను జిందాల్‌కు పంపించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. తాగునీటి సమస్యపై స్పందించిన స్పీకర్, గతంలో మంజూరు అయిన 142 కోట్ల ప్రాజెక్టు నిర్లక్ష్యం చెందిన నేపథ్యంలో, సీఎం చంద్రబాబు సహకారంతో రూ.166 కోట్లతో ప్రాజెక్టును కొనసాగించేందుకు ప్రతిపాదనలు మంజూరు చేయించామని తెలిపారు. రెండు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తిచేయనున్నట్లు చెప్పారు. మినరల్ గ్రాంట్, 15వ ఆర్థిక సంఘ నిధులు, వుడా నిధులతో కలిపి ఏడాదిలోనే రూ.14.11 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇదే సమయంలో గత వైసీపీ పాలకులు మున్సిపాలిటీకి ఎంత నిధులు తీసుకువచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని స్పష్టంచేశారు. విద్యుత్ లేని సమయంలో 20 సెంటర్లలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని, నర్సీపట్నం మున్సిపాలిటీలో ఉన్న ఏడు స్మశానాలను అభివృద్ధి చేశామని, మిగిలినవాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, ఆర్డీవో వివి రమణ, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, వార్డ్ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది : బుద్ధ నాగ జగదీశ్వరరావు



అల్లూరి సీతారామరాజు జిల్లా (చైతన్యరథం): పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని పాడేరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. సంస్థాగత ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో కార్యకర్తలకు నాయకులకు సమాచారం ఇచ్చి సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కమిటీలు ఎన్నుకోవాలని, అనంతరం మండల కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, కస్టర్ కమిటీలు, 100 మందికి ఒకరు చొప్పున రాష్ట్రపతి చెప్పిన ప్రకారం ఎన్నికల నియమావళి ప్రకారం కమిటీలలో రిజర్వేషన్ పక్కాగా పరిగణంలోకి తీసుకొని కమిటీలు నియమించుకోవాలని సూచించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించిన సంస్థాగత ఎన్నికల నిర్వహణ కోసం శనివారం ఉదయం పాడేరు ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాగ జగదీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గంలో మండలాలకు కేటాయించిన పరిశీలన గవిరెడ్డి వెంకటరమణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, చైర్మన్ పాయకరావుపేట మార్కెట్ కమిటీ పార్టీ నాయకులు వంతల నాగేశ్వరరావు, పాడేరు రహిమాన్, జి. మాడుగుల దాసుబాబు, చింతపల్లి టి సుబ్బారావు, జీకే గూడెం యస్ సుబ్బారావు, కయ్యూరు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్టులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రమణమూర్తి

పోలాకి (చైతన్యరథం): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అందులో 2000 పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించడానికి సెమిస్టర్ విధానంలో పంపిణీ చేయడం జరిగిందని, మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నామని, అర్హత గల ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారని వివరించిన శాసనసభ్యులు డ్రాపావుట్లను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, కాయ రవి, ధర్మాన అమ్మనాయుడు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ పటిష్టతకు శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి

●సాలూరు నియోజకవర్గ శ్రేణులకు సూచించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీని మరింత పటిష్ట నిర్మాణం దిశగా చర్యలు తీసుకోవాలని అందుకు ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని గిరిజన సంక్షేమ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. శనివారం సాలూరు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన క్లస్టర్ ఇంచార్జలు, యూనిట్ ఇంచార్జలు, బూత్ ఇంచార్జలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ శ్రేణులు గ్రామస్థాయి నుంచి సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యలపై సానుభూతితో స్పందిస్తూ, వారి మనసులలో విశ్వాసం కలిగించేలా పార్టీ కార్యకర్తలు పనిచేయాలన్నారు. బూత్ స్థాయిలో పార్టీ స్థిరత కోసం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవాలని సూచించారు. మునుపటి ఎన్నికలలో వచ్చిన లోపాలను విశ్లేషించి, భవిష్యత్తులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యులను చేయాలన్నది సమావేశంలో ప్రధాన చర్చాంశంగా నిలిచింది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం, స్పష్టత, ఏకతాటిపై ముందుకెళ్లే సంకల్పం ఏర్పడినదిగా మంత్రివర్యులు పేర్కొన్నారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యతను గుర్తించుకొని కార్యాచరణను ముమ్మరం చేయాలన్న ఆకాంక్షను మంత్రి వ్యక్తం చేశారు.

### మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ఎంతో విజయవంతంగా సాగిందని గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. "రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతిఒక్క యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ జాబ్ మేళా ద్వారా ఎన్నో కుటుంబాల్లో వెలుగు రాబోతుంది. యువత శ్రమించే మనస్తత్వంతో, అర్హతలతో ఉంటే ఉద్యోగం లభించడం ఖాయం," అని అన్నారు. ఈ జాబ్ మేళాలో 12 ప్రముఖ ప్రైవేటు కంపెనీలు పాల్గొన్నాయి. సాంకేతిక రంగం, ఫార్మా, మెషీనింగ్, కస్టమర్ సపోర్ట్, ఫైనాన్స్, మాన్యుఫ్యాక్చరింగ్ తదితర విభాగాల్లో మొత్తం 415 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఇంటర్వ్యూలు స్థలంలోనే నిర్వహించబడి, పలువురు అభ్యర్థులు తక్షణమే ఎంపికయ్యారు. అభ్యర్థులు తమ సివిలు, విద్యార్హత పత్రాలు, గుర్తింపు కార్డులతో వచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మహిళా అభ్యర్థుల సంఖ్య గణనీయంగా ఉండడం విశేషం. యువతకు మార్గదర్శకంగా ఉండేలా క్యాంపస్ రిక్రూట్మెంట్, స్కిల్ మాపింగ్, జాబ్ రోల్ అవగాహన వంటి అంశాలపై కూడా స్పష్టమైన సమాచారం అందించబతుందున్నారు.

### రూ.3.05 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పేదల పట్ల సీఎంఆర్ఎఫ్ సంజీవనిలా మారిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలువురికి ఆమె శనివారం రూ.3.05 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

# అనపర్తిలో వైసీపీకి భారీ షాక్ ... టీడీపీలో చేరిన ఎంపీటీసీలు



అనపర్తి (చైతన్యరథం): అనపర్తిలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. వైసీపీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నలుగురు ఎంపీటీసీలు విజయవాడలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. విజయవాడ కుంచనపల్లిలోని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనపర్తి వైసీపీకి చెందిన ఎంపీపీ అనసూరి సూర్యనారాయణ(బుజ్జి), ఎంపీటీసీ పద్మావతి, కుతుకులూరు ఎంపీటీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పులగం బులిరెడ్డి, రామవరం ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, పెడపర్తి ఎంపీటీసీ తమలంపూడి మణిలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామన్నారు. వీరి వెంట సత్తి దేవదానరెడ్డి, తేనెల శ్రీనివాస్, కర్రి చిన్నారెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలి

●గుడివాడలో నియోజకవర్గంలో గ్రామాల ప్రగతికి కృషి : వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో... దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామాల్లో సాగు, త్రాగునీటి వ్యవస్థలను మెరుగుపరిచినట్లు ఆయన తెలిపారు. గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ బోర్‌ను ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పాడి రైతులకు ఎమ్మెల్యే రాము అందజేశారు. అనంతరంలో గ్రామంలో సాగునీటి వంటకాలువలను రైతులతో కలిసి ఎమ్మెల్యే రాము పరిశీలించారు. సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. ముఖ్యంగా పేద వర్గాల అభ్యున్నతికి గొప్ప సంకల్పంతో సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ.4లో ప్రవాసాంధ్రులు, దాతలు భాగస్వామ్యులు కావాలన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలోని గ్రామాల ప్రగతికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగు, సాగునీటి వ్యవస్థల మెరుగుకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గాదిరెడ్డి చిరంజీవిరెడ్డి, మందపాటి గోపాలస్వామి, కొత్తకోట వెంకట శివ నాగరాజు, పెనుగోలు శ్రీనివాసరావు, గాదిరెడ్డి చిన్నబాబు, మార్క్ రాజ్, కలపాల మాణిక్యాలరావు, కాటూరి ఏసుపాదం, రవి, రామ్మోహన్రావు, ఆర్‌డబ్ల్యూసీ ఏఈ ఇన్‌ఛార్జ్ ప్రభావతి, సెక్రటరీ అనుల, వెటర్నరీ అధికారి లోకేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఆధునిక వైద్య సేవలు



విజయనగరం (చైతన్యరథం): గజపతినగరం పరిసర మండలాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం గజపతినగరం ఏరియా ఆస్పత్రిలో రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వైద్య పరికరాలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.17కోట్లతో ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉన్నారని తద్వారా ఆధునిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్, రౌండ్ టేబుల్ సంస్థ ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విశాఖలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి భూమి పూజ



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అకడమిక్ క్యాలెండర్ తీసుకువచ్చిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అకడమిక్ క్యాలెండర్ తీసుకువచ్చిందన్నారు. దీంతో విద్యా విధానంలో సరికొత్త మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. సుమారు రూ.5 కోట్లతో చేపట్టిన ఈ పనులు 20 నెలల కాలంలో పూర్తి చేసి విద్యా బోధన సాగిస్తామన్నారు. ఆనందపురం పరిసర గ్రామాల్లో గ్రామీణ విద్యార్థులకు డిగ్రీ కళాశాల ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై శాఖను మరింత పటిష్టం చేస్తాం



అమరావతి (చైతన్యరథం): ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏపీకి సంబంధించి సివిల్ సప్లైతో 2017 నుంచి కలిసి పని చేస్తోందని తెలుగుదేశం ఎంపీ, ఎఫ్‌సీఐ ఏపీ చైర్మన్ లావు శ్రీ కృష్ణదేవరాయలు వెల్లడించారు. శనివారం విజయవాడలో ఎఫ్‌సీఐ, సివిల్స్ సప్లై శాఖతో సంయుక్తంగా రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లావు శ్రీ కృష్ణదేవరాయలు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావు శ్రీ కృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఎక్కువభాగం ప్రొక్యూర్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ సివిల్ సప్లైశాఖ చేస్తోందని తెలిపారు. అదనంగా ఉన్న కోటాను మాత్రం ఎఫ్‌సీఐ తీసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తోందని లావు శ్రీ కృష్ణదేవరాయలు పేర్కొన్నారు. నేడు ఈ సమావేశంలో జీఎం, ఇతర ఉన్నతాధికారులు వివిధ అంశాలపై చర్చించారని వెల్లడించారు. ఎఫ్‌సీఐ గోడౌన్‌కు వచ్చే బియ్యం క్వాలిటీని పెంచడంతో పాటు, స్టోరేజీ కెపాసిటీ ఇప్పుడు మరింత పెంచాలని నిర్ణయించామని తెలిపారు. ఎఫ్‌సీఐ గోడౌన్స్ ఖాళీగా ఉంటే వాటిని కూడా వినియోగించుకోవాలని చెప్పారని అన్నారు. ఏపీకి ఇచ్చిన వాటా ప్రకారం ప్రొక్యూర్ చేసేదంత, బయటకు ఎంత పంపాలి అనే అంశాలపై అంచనాలు రూపొందించారని వెల్లడించారు. 25లక్షల మెట్రిక్ టన్నులను ఎఫ్‌సీఐ నుంచి తీసుకునే అవకాశం ఉన్నా.. ఏపీ సివిల్ సప్లై శాఖ 10 లక్షల మెట్రిక్ టన్నులను మాత్రమే తీసుకుంటుందని లావు శ్రీ కృష్ణదేవరాయలు వివరించారు. సోలార్ రూఫ్‌కు అవకాశం ఉన్న చోట్ల సోలార్ విధానం అమలు చేస్తామని ప్రకటించారు. 60 మెగావాట్లకు పైగా ఎనర్జీని తయారు చేసేలా సిస్టమ్‌ను సిద్ధం చేశారని చెప్పుకొచ్చారు. థర్డ్ పార్టీ ద్వారా గోడౌన్లు, నిర్వహణ, రైస్ తరలిస్తున్నారని అన్నారు. థర్డ్ పార్టీ ద్వారా అమలు జరిగే తీరుపై విధివిధానాలు ఖరారు చేయాల్సి ఉందని వెల్లడించారు. ఎఫ్‌సీఐ, సివిల్ సప్లై శాఖ ఏపీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతులకు మరింత ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం, మార్పులపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు మంచి చేస్తూ.. ఎఫ్‌సీఐ, సివిల్ సప్లై శాఖను మరింత పటిష్టం చేస్తున్నామని లావు శ్రీ కృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# జిల్లాలో 28 మోడరన్ పోలీస్ స్టేషన్లు : ఎంపీ కేశినేని

- విజయవాడ వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో సురక్షా 360 ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథులుగా హాజరైన వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కమీషనర్ రాజశేఖర్‌బాబు టెక్నాలజీ పరంగా విన్నూతమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల సత్యనారాయణ పురంలో మోడరన్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే జిల్లాలోని 28 పోలీస్ స్టేషన్లు మోడరన్ తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తే తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. శనివారం విజయవాడలోని సుజన ధి వెన్యూ ఫంక్షన్ హాల్‌లో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పోలీస్ కమీషనర్ రేట్ పరిదిలో ప్రజల భద్రత కోసం నిరంతర పర్యవేక్షణ కోసం 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు, ఒక నగరపాలక సంస్థ, 64 వార్డులు మొత్తం 1211 చ.కిలోమీటర్లు నగరాల నుండి గ్రామాల వరకు 100 శాతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 28 పోలీస్ స్టేషన్లు మోడరన్ పోలీస్ స్టేషన్స్‌గా తీర్చిదిద్దేందుకు నెల రోజులు ప్రణాళికలు సిద్ధం చేస్తే... సీఎం చంద్రబాబు, హెూంమంత్రి అనిత, డీజీపీలతో ఆమోదం పొందెందుకు సహకారం అందిస్తానని సీపీ రాజేశేఖర్‌బాబుకు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోనే ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ వుందని, ఎన్టీఆర్ జిల్లాలోని పోలీస్ శాఖ పనితీరును మిగిలిన జిల్లాల పోలీసులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఆలయాలను పరిరక్షించేందుకు డివైన్ సురక్షతో పాటు, సురక్ష 360ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో సామాజిక అవగాహన ఎక్కువ ఉన్న నగరం విజయవాడ అని, రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు సహకరిస్తూ ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి నగరవాసులు సాయం చేయడం గొప్ప విషయమన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో భాగమైన ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్‌ను నేరరహిత ప్రాంతంగా చేయడమే ఎన్టీఆర్ జిల్లా పోలీస్‌శాఖ లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్లాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రూ.30లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఎంపీ కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు.

# డ్వాక్రా సంఘాల సభ్యులకు వేగంగా సేవలు

- మెప్మా ఆర్పీలకు ట్యాబులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): డ్వాక్రా సంఘంలోని సభ్యులకు సేవలు వేగవంతంగా అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని అమలు చేయడం హర్షనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం వినుకొండ మునిసిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన మెప్మా ఆర్పీలకు టాప్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థిక స్వాలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళా సంఘాల వివరాలను ఆన్లైన్లో పొందుపరచుటకు ప్రభుత్వం ట్యాబులు అందజేసింది అన్నారు. గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల నేడు మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే సీఎం చంద్రబాబు నాయుడు ఘనతేనన్నారు. ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్‌గా పనిచేసేవారిని, ఇప్పుడు టాబ్స్ ద్వారా డిజిటలైజేషన్ అవుతుందని, డ్వాక్రా సంఘాల సభ్యుల పని వేగంగా సులభంగా మారుతుందన్నారు. ప్రతి ఇంట్లో ఒక్క ఎంటర్ ప్రేన్యూరో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ఆర్పీలకు లాప్టాప్ పంపిణీ ద్వారా డ్వాక్రా సంఘాల్లోనూ టెక్నాలజీ వినియోగం మరింత పెరుగుతుందని చెప్పారు. ఆర్పీలు టాబ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల సొల్లు కబుర్లు ఆపు : మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

- వైసీపీ దుకాణం సర్దుకోవాలి... జైలుకెళ్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి




గొల్లపూడి(చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో జైల్లో పెడతామని సజ్జల వ్యాఖ్యలపై మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మండిపడ్డారు. సజ్జల పిచ్చి ప్రేలాపనలు ఆపాలని హితవుపలికారు. పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన పార్టీ వైసీపీ..సింగయ్యను కారు టైరుతో తొక్కించి కనీస పశ్చాతాపం లేకుండా అబద్ధాలతో విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. విగ్రహాలు ప్రారంభం చేయాలనే యావలో జగన్‌రెడ్డి నిర్లక్ష్యంగా బాధ్య తారాహిత్యంగా వ్యవహరిస్తే సజ్జల సమర్ధింపు సైకోతత్వానికి నిద ర్శనమన్నారు. జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు, వైసీపీ దుర్మార్గులు అందరూ కట్టుకథలు అల్లుతున్నారు. కంటైనర్లతో దోచుకున్న వేలకోట్లు కక్కించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉంది. జైలుకు వెళ్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. సజ్జల సొల్లు కబుర్లు ఆపి వైసీపీ దుకాణం సర్దుకోవాలని హితవు పలికారు. ఎంతమంది బిడ్డలు ఉన్నా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నాం..ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం.. త్వరలోనే అన్నదాత సుఖీభవ నగదు రైతుల అకౌంట్‌లో జమ కానుందని తెలిపారు. మూడువేల కోట్ల బకాయిలు పెట్టిన జగన్‌కు ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సూపర్‌సిక్స్ హామీలను ముఖ్య మంత్రి చంద్రబాబు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో ఏడాది పూర్తి చేసుకుని అభివృ ద్ధి, సంక్షేమం వైపు ఉరకలు వేస్తుంది. ఏడాదిలో రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమంతో పాటు రాబోవు నాలుగేళ్లలో రాష్ట్రాభివృద్ధి కోసం అమలు చేయాల్సిన ప్రణాళికలు, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

**కేవలం పుస్తకాలు చదివి వదిలేస్తే ప్రయోజనం ఏముంది? చెదపురుగులు కూడా పుస్తకాలను నమిలేస్తాయి... అంతమాత్రాన జ్ఞానం వచ్చిసినట్టా... - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్**

### మంత్రి నారా లోకేష్‌కు వచ్చిన

# నోటు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ

- వీవర్స్ కాలనీలోని ఎంటీఎంసీ హైస్కూలులో బాలికలకు పుస్తకాలు పంపిణీ చేసిన నాయకులు
- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాలికలు



మంగళగిరి (చైతన్యరథం): మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ తనను కలవడానికి వచ్చే వారంతా పుష్పగుచ్చాలు, శాలవాలకు బదులు నోటు పుస్తకాలు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులకు పనికొచ్చే విద్యాసామాగ్రి తీసుకురావాలని కోరడంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఆయనను కలవడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు అధికారులు నోట్ పుస్తకాలు అందజేశారు. మంగళగిరి పట్టణం వీవర్స్ కాలనీలోని ఎంటీఎంసీ హైస్కూలులో ఉన్న బాలికలకు స్థానిక నాయకుల ద్వారా పంపిణీ చేయించారు. మంత్రి నారా లోకేష్‌కు వచ్చిన విద్యాసామాగ్రిని బాలికలకు పంపిణీ చేయడం పట్ల వారు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యార్థులకు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని అన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వార్డు అధ్యక్షులు వంగర సదా శివరావు, స్కూలు చైర్మన్ వంగర హనుమాన్, స్కూలు వైస్ చైర్మన్ బిట్రా చెన్నకేశ్వరి, సీనియర్ నాయకులు నందం బాబురావు, శివాలయం బోర్డు మెంబర్ ఉడత లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు : యార్లగడ్డ



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. తేలప్రోలు, వీరవల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోను మల్లవల్లి గ్రామంలోనూ 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లు శిథిలావస్థకు చేరి తరచూ అవాంతరాలు ఏర్పడుతుండటంతో స్థానికులు సమస్యను ఎమ్మెల్యే వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన యార్లగడ్డ ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి నిధులు మంజూరు చేయించారు. దీంతో బాపులపాడు మండలం వీరవల్లి, తేలప్రోలు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ అవాంతరాలను తొలగించేందుకు రూ. 2.3 కోట్ల ఖర్చుతో నూతన లైన్ల నిర్మాణానికి కానుమోలు 132 కెవి విద్యుత్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరాకు నూతన లైన్ల నిర్మాణం విద్యుత్ స్తంభాల మార్పు కోసం 3.5 కోట్ల ఖర్చుతో చేపట్టిన నిర్మాణ పనులను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ లైన్ల స్థానంలో కొత్త లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాలు విద్యుత్ లైన్ల మార్పులు పూర్తయ్యాయని అవసరమైన చోట సత్వరమే లైన్ల మార్పుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గృహ అవసరాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్తు లైన్ల మార్పు నూతన లైన్ల నిర్మాణం నిమిత్తం గన్నవరం నియోజకవర్గానికి రూ.53కోట్ల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చేస్తున్నారని, గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా గణనీయంగా పెరిగిన విద్యుత్ బిల్లుల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్సీ సత్యానంద్ ఏడిఈబి శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, టీడీపీ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, దయ్యాల రాజేశ్వరరావు, ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, కొమ్మారెడ్డి రాజేష్, మూల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని బుజ్జి, వేగిరెడ్డి పాపారావు, మున్నంగి బాబురావు, బేతాళ ప్రమీల రాణి, ధన్నే దుర్గారావు, చింతల వెంకట శివ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాల్లో వక్ఫ్‌బోర్డు సమావేశాలకు శ్రీకారం

### ఆస్తుల సంరక్షణ, ఆదాయ అన్వేషణపై దృష్టి, బోర్డు నిర్వహణ మార్గదర్శకం కావాలి : వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): వక్ఫ్ ఆస్తులను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో ఆయా ఆస్తుల నుండి ఆదాయాన్ని ఆర్జించటం అంతే ముఖ్యమని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సమావేశం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో నిర్వహించారు. సాధారణంగా బోర్డు సమావేశాలు విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తుండగా మొదటిసారిగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించాలనే నిర్ణయంలో భాగంగా మొదటిసారిగా నెల్లూరులో నిర్వహించారు. ఈ సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసన మండలి సభ్యులు రూహుల్లా, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్, ఖాజా, అక్రం, ముకర్రం, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, బేపారీ జాకీర్ అహమద్, దావూద్ బాషా బఖావి పాల్గొన్నారు. సమావేశ వివరాలను బోర్డు చైర్మన్ మీడియాకు వివరిస్తూ, వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుంటూనే, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు మార్గాలు అన్వేషిస్తున్నామన్నారు. ముఖ్యంగా రాష్ట్రస్థాయిలో రెంట్ రివ్యూ కమిటీని ఏర్పాటుచేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బోర్డు ప్రత్యక్ష నిర్వహణలో ఉన్న 1300 షాపుల అద్దెలను పరిశీలిస్తామన్నారు. ఇరువైపులా ఎవరికి ఇబ్బంది లేకుండా ఉభయకుశలోపరిగా ఆయా షాపుల వారితో మాట్లాడి ఆదాయాన్ని పెంచేందుకు, తద్వారా పేద ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వక్ఫ్ బోర్డు సమావేశాలు జరపడం ద్వారా ఆయా జిల్లాల్లో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని భావించి నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ద్వారా అభివృద్ధి పనులు చేయకపోవడమే కాకుండా కేంద్రం మంజూరు చేసిన 386 కోట్ల నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపకపోవడంతో కేంద్రం కొత్తగా నిధులు మంజూరు చేయడంలేదన్నారు. మైనారిటీల అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఈ విషయంలో ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే వక్ఫ్ భూములను అమ్మినటువంటి ముతవల్లీలు (ధర్మకర్తలు) పై విచారించి క్రిమినల్ కేసులు పెడతామన్నారు. అదేవిధంగా గుంటూరు జిల్లా మల్లయపాలెం లో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు చేసేందుకు ఏపీఐఐసీ నుండి దరఖాస్తు వచ్చిందని, టైటిల్, ఓనర్ షిప్పు మారకుండా లాంగ్ టర్ములో లీజుకు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధి కి వక్ఫ్ బోర్డ్ తరఫున 1.5 కోట్ల రూపాయలు కేటాయించామని,అలాగే కసుమూరు, ఏ ఎస్ పేట దర్గాలను పెద్ద ఎత్తున అభివృధి చేయబోతున్నామని తెలిపారు.దవక్ఫ్ బోర్డు డైరెక్టర్, శాసనసభ్యులు నసీర్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. వాటి ద్వారా ఆదాయాన్ని ఆర్జించి పేద ముస్లింల ఉన్నత చదువులకు, పెళ్లిళ్లకు ఉపయోగిస్తామన్నారు. వక్ఫ్ బోర్డు సమావేశాలు గతంలో సరిగా నిర్వహించలేదని, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి సైతం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. నిరుపేద ముస్లింలకు భరోసా కల్పించే విధంగా పి-4 కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహమ్మద్ ఆలీ, అధికారులు అబ్దుల్ ఖాదిర్ పాల్గొన్నారు.





మర్రిపూడిలో రోడ్డు ప్రారంభోత్సవంలో మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామితో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

# హామీలన్నీ అమలు చేస్తాం

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడి

కోవూరు, (చైతన్యరథం): సంక్షేమం అభివృద్ధి నినాదాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీ పరిధిలోని 2వ వార్డులో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 11 మంది మెప్మా ఆర్పీలకు ఎమ్మెల్యే ట్యాబ్స్ అందచేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైన్లు, రోడ్లు తదితర స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెత్తా చెదారాలు డ్రైనేజ్ కాలువలలో వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి ఆటకం ఏర్పడి దోమల వ్యాప్తికి దోహదం చేస్తాయన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు సూచించారు. కొత్తగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ బూత్ లెవల్ వార్డు కమిటీ కార్యవర్గాలకు ఆమె శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రూ. 3 కోట్లతో రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారన్నారన్నారు. ప్రభుత్వం దశల వారీగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మత్స్యకార భరోసా, తల్లికివందనం, ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేపట్టిన ప్రభుత్వం రానున్న ఆగస్టు 15 న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అన్నదాత సుఖీభవ హామీలను అమలు చేయనున్నట్లు ఆమె ప్రకటించారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన ప్రజాహిత కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని ఆమె నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, స్థానిక కౌన్సిలర్ కళ్యాణ్, వైస్ ఛైర్మెన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, బుచ్చి మండల టిడిపి అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్, తెలుగుదేశం నాయకులు ఎంవి శేషయ్య, రామానాయుడు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల అభీష్టం మేరకే కమిటీల ఎంపిక: డాక్టర్ జెడ్‌ఎస్

గూడూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా సూళ్లూరుపేటలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సమావేశంలో పరిశీలకులు డాక్టర్ జెడ్ శివప్రసాద్‌తో పాటు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. భారతదేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనంత మంది సభ్యులు తెలుగుదేశం పార్టీకి ఉన్నారని, కార్యకర్తల రెక్కల కష్టంతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందని వెల్లడించారు. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.




### కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం

కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారిని ఆదుకుంటున్న పార్టీ కూడా తెలుగుదేశమేనన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు గ్రామ, మండల కమిటీలను ఎంపిక చేయాలని, అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. మండలాలకు వచ్చిన పరిశీలకులు కార్యకర్తలు అందరితో చర్చించి సమర్ధులైన వారిని గ్రామ, మండల కమిటీలకు ఎంపిక చేయాల్సి ఉందన్నారు. కష్ట కాలంలో పార్టీకి పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, దానికి అనుగుణంగానే ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలకు అనుగుణంగా కష్టపడి పనిచేసిన వారికి పదవులు దక్కుతాయన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ, పరిశీలకులకు సహకరించి సమర్ధులైన వారితో గ్రామ మండల కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కావలి గడ్డపై టీడీపీ జెండా ఎగరాలి

### ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పిలుపు

కావలి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను మెచ్చి, మీ కష్టాన్ని చూసి పదవులు ఇచ్చానని, ప్రతి కార్యకర్త పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం శ్రమించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కావలి గడ్డపై టీడీపీ జెండాను ఎగరడానికి అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కావలి టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం, కమిటీల ఎంపిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ, మండల అధ్యక్షులను, కార్యదర్శులను నియమించారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేసి పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేస్తారని పదవులు ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా కూడా అందరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తానని అన్నారు. అందరమూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించేందుకు నేటి నుంచే కష్టపడి పని చేయాలని అన్నార్రు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఎంతో శ్రమ పడుతున్నారని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కోసం జీవితంలో మనం కూడా కొంత సమయం, శ్రమను దానం చేయలేమా అని అన్నారు. ఎన్నికల్లో మీరు చేసిన శ్రమ వల్లే ఎవరికీ రాని మెజారిటీ నాకు వచ్చిందన్నారు. ఇంతటి మెజార్టీతో నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉన్నానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుండి కావలిలోనే ఉంటూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో పనిచేస్తూ నావంతు కృషి చేస్తున్నానన్నారు. తనపై ఎన్ని విమర్శలు చేసినా నా కావలి ప్రజల కోసం, కావలి అభివృద్ధి కోసం ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నానని అన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త గుర్తున్నారని, ప్రతి ఒక్కరినీ కూడా కాపు కాసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నూతన మండల కమిటీలను ఈ సందర్భంగా పరిశీలకులు ప్రకటించారు. కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, అల్లూరు మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, అల్లూరు పట్టణ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ చైతన్య, అల్లూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అరగల రమణయ్య, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, దగదర్తి మండల ప్రధాన కార్యదర్శి వింజం కొండపనాయుడు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చక్కా మదన్ కుమార్, పొన్నెబోయిన చెంచు కిషోర్, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్ క్షుద్ర రాజకీయాలు బలికావొద్దు

### వైసీపీ శ్రేణులకు మంత్రి సవిత పిలుపు

పెనుకొండ, (చైతన్యరథం): జగన్ రెడ్డి క్షుద్ర రాజకీయాలకు బలికావొద్దని వైసీపీ యువతకు, కార్యకర్తలకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. పెనుకొండ పట్టణంలో శనివారం అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఆమె విలేకరులతో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు అమలు చేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి పేదల కడుపు నింపుతున్నామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. ఇంట్లో ఎందరు పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడన్నారు. ప్రజల్లో ఉనికిని కోల్పోతున్నానన్న భయంతో కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలకు తెర తీశాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్... మీడియా ఎదుట రపా...రపా...అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వైసీపీలో ఉన్న యువకులను, కార్యకర్తలను తప్పుడు ప్రచారాలతో జగన్ రెచ్చగొడుతున్నాడన్నారు. శవ రాజకీయాల చేయడం ఆయనకు అలవాటు మారిందన్నారు. ఎవరైనా రోడ్డు ప్రమాదానికి గురైతే, అంబులెన్స్ పిలిచి ఆసుపత్రికి పంపిస్తామన్నారు. వైసీపీ కార్యకర్త జగన్ కారు కిందే పడి ప్రాణం కోల్పోయినా, మానవత్వం లేకుండా రోడ్డు పక్కకు ఈడ్చి పడేశాడన్నారు. ఆయన మాటలు వింటే నష్టపోయేది వైసీపీ కార్యకర్తలేనన్నారు. జగన్ క్షుద్ర రాజకీయాలకు బలికావొద్దని వైసీపీ కార్యకర్తలకు, యువతకు మంత్రి సవిత పిలుపునిచ్చారు.






పెనుకొండ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలు స్వీకరించి, తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత



పెనుగొండ నియోజకవర్గం రొద్దం మండలం మరువపల్లి గ్రామంలో వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలతో సమావేశమైన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు

# చదువు చెప్పిన గురువుకు ప్రణామాలు

### పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): తనకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువు విజయభాస్కర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు పాల్గొన్నారు. అనంతపురంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజు హాజరై తమ గురువు విజయ్ భాస్కర్ రెడ్డిని అభినందించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన కాలంలో గురువుతో ఉన్న జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పదవీ విరమణ అనంతరం తమ జీవితాన్ని ప్రశాంతంగా కొనసాగించాలని కాంక్షించారు.

### మహాన్యూస్ కార్యాలయంపై దాడికి ఖండన

హైదరాబాద్ లోని ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్ 'మహా న్యూస్' ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడి విధ్వంసం సృష్టించడం అత్యంత దారుణం. ప్రజల కోసం నిరంతరం పని చేసే మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను ఎవరు సహించకూడదు. బెదిరింపులు, దాడులతో పత్రికా స్వేచ్ఛను అణచివేసే ధోరణి సరికాదు. మీడియా సంస్థలు ప్రసారం చేసే కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని సరిచేసుకునేందుకు చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య మార్గాలు ఉన్నాయి. మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన ఈ విధ్వంసాన్ని తెలుగు ప్రజలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఖండించాలి. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు నా సంఘీభావం తెలుపుతున్నాను. నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు.




# జాకీ స్థానంలో రేమండ్స్ సంస్థ రాక

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇచ్చిన మాట ప్రకారం గార్మెంట్స్ సంస్థను తీసుకొచ్చాం, 330కోట్ల పెట్టుబడులతో 3వేల మందికి ఉపాధి

రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గానికి ప్రఖ్యాత గార్మెంట్స్ పరిశ్రమ రేమండ్ సంస్థ రానున్నదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడించారు. గతంలో జాకీ పరిశ్రమ వచ్చిన ప్రాంతంలోనే ఈ పరిశ్రమ రానుందని అన్నారు. అనంతపురం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ స్థాపనకు ఆ సంస్థ ముందుకొచ్చిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్న సమయంలో అధికారం మారడంతో ఆ పనులు అక్కడితో ఆగిపోయాయన్నారు. తమకు కమీషన్లు ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు జాకీ సంస్థను బెదిరించడంతో వారు హైదరాబాద్‌కు వెళ్లి యూనిట్ ను ఏర్పాటు చేశారన్నారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో మరో గార్మెంట్స్ సంస్థను తీసుకొస్తామంటూ ఐదేళ్ల పాటు కాలం గడిపారన్నారు. కానీ తాము ఎన్నికల ముందు చెప్పినట్టుగా జాకీ పరిశ్రమను తిరిగి రప్పించడం లేదా అదే స్థానంలో ఆ స్థాయికి తగ్గ పరిశ్రమను తీసుకొస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రఖ్యాత రేమండ్ సంస్థ తమ యూనిట్ ను జాకీ స్థానంలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. రాప్తాడు దగ్గర 26.87 ఎకరాలను ఎకరా రూ. 20 లక్షల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం స్థిర మూలధన పెట్టుబడి (ఎఫ్సీఐ) కింద రూ.330 కోట్లను పరిగణనలోకి తీసుకుని.. దానిపై ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించిందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 3వేల మందికి పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. రేమండ్ సంస్థ రాప్తాడుకు వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. దీంతో పాటు ఇటీవల దాదూలూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించామని.. ఇక్కడికి కూడా అనేక కంపెనీలను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అలాగే చెన్నేకొత్తపల్లి ప్రాంతంలో కూడా 4వేల ఎకరాలు ఉందని.. ఇక్కడ రైతులను ఒ?ప్పించి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. ఓవైపు హంద్రీనీవా ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు ఇంకో వైపు పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న నాలుగేళ్లలో ఇవన్నీ పూర్తి చేసే విధంగా పని చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ

### పాల్గొన్న మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి

పెనుగొండ, (చైతన్యరథం): పట్టణంలోని జూనియర్ కాలేజీ ఎదురుగా అన్న క్యాంటీన్ నూతన భవన నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకె పార్థసారథి, మంత్రి సవిత పాల్గొన్నారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల పక్షపాతి అన్నారు. కూడు గూడు నినాదంతో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఐదు రూపాయలకే పేదలకు అన్నం పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దక్కించుకున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన రీ సర్వే కారణంగా ఎంతోమంది జాయింట్ ఎల్పిఎం నెంబర్ ల వలన సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు వాటిని రెవెన్యూ అధికారులు త్వరగా పరిష్కరించా లని కోరారు. అన్నదాత సుఖీభవ నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రైతుల ఖాతాల్లో చేస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాని మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం



న్యూఢిల్లీ: జైన సన్యాసి ఆచార్య శ్రీ108 విద్యానంద్‌జీ మహరాజ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి 'ధర్మ చక్రవర్తి' బిరుదును శనివారంనాడు ప్రదానం చేశారు. ఆచార్య శ్రీ108 విద్యానంద్‌జీ మహరాజ్‌కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి నాంది పలుకుతూ ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జైన నేత ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారత్ ట్రస్టు సహకారంతో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ధర్మ చక్రవరి బిరుదును ప్రధాని స్వీకరిస్తూ, తనను తాను ఈ బిరుదుకు అర్హుడనని భావించడం లేదని, అయితే సాధువులు ఏది అనుగ్రహించినా దానిని ప్రసాదంగా స్వీకరించాలనేది మన సంస్కృతి అని చెప్పారు. ఈ ప్రసాదాన్ని తాను వినయంగా స్వీకరిస్తూ తల్లి భారతికి అంకితమిస్తున్నానని అన్నారు.

ఆచార్య విద్యానంద్ జీ 1987 జూన్ 28న 'ఆచార్య' బిరుదును అందుకున్నారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం గౌరవం కాదని, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార అని అన్నారు. క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలు ఇవని పేర్కొంటూ ఆచార్యకు నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీ 108 విద్యానంద్‌జీ మహరాజ్ స్మారక పోస్టల్ స్టాంపును ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విడుదల చేశారు. దీనికి ముందు 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్' పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మోదీ, షెకావత్ సందర్శించారు. ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను గుర్తు చేసే కుడ్య చిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

### అసాధారణ ప్రతిభ ఉంటే..

# అమెరికా కలలకు భరోసా ఓ-1 వీసా

*- దరఖాస్తు ఫీజు మాత్రం భారీగానే*




న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరితో ఆ దేశానికి వెళ్లేందుకు అనేక సవాళ్లు ఎదురవుతున్నవేళ ఒక్క వీసా మాత్రం తెగ ప్రాచుర్యం పొందుతోంది. అదే ఓ-1 వీసా. అమెరికా వెళ్లాలనుకునే వృత్తి నిపుణులను ఈ మధ్య తెగ ఆకర్షిస్తోన్న వీసా ఇది. ముఖ్యంగా హెచ్-1బీకి ప్రత్యామ్నాయంగా మారిన 'ఓ-1' వీసా కోసం భారతీయులు ప్రయత్నిస్తున్నారు.

యూఎస్ ఇమిగ్రేషన్ యాక్ట్ 1990 కింద ఈ ఓ-1 వీసాను ప్రవేశపెట్టారు. సైన్స్, టెక్నాలజీ, విద్య, వ్యాపారం, అథ్లెటిక్స్ (ఓ-1-ఏ). ఆర్ట్స్ అండ్ ఫిల్మ్ (ఓ-1-బీ) అసాధారణ ప్రతిభ, నైపుణ్యాలు కలిగిన వారికి, అద్భుత విజయాలు సాధించినవారికి ఈ వీసాలను మంజూరుచేస్తున్నారు. ఈ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు.. ఇందుకోసం నిర్ణయించిన ఎనిమిది కఠిన ప్రమాణాల్లో కనీసం మూడైనా కలిగిఉండాలి. అవార్డులు, స్కాలర్లీ పబ్లికేషన్లు పొందడం లేదా ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సభ్యత్వం కలిగిఉండటం, మీడియా కవరేజీ వంటివి ప్రమాణాలుగా ఉన్నాయి.

***పలు ప్రయోజనాలు***

ఈ వీసాకు పలు ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా లాటరీ విధానం, పరిమితులు లేకపోవడంతో వీసా రాదన్న భయం ఉండదు. ఏటా దరఖాస్తుదారుల్లో 93 శాతం మందికి వీసాలు మంజూరు చేస్తుంటారు. అదే హెచ్-1బీ అయితే ఆమోదిత రేటు కేవలం 37 శాతమే. ఓ-1 వీసాను తొలుత మూడేళ్ల కాలపరిమితితో జారీ చేస్తారు. ఆ తర్వాత ఎన్నిసార్లయినా పొడిగించుకోవచ్చు. దీన్ని 'లాటరీ లేని హెచ్-1బీ వీసా'గా అభివర్ణిస్తారు. అమె రికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. ఏటా ఈ వీసాల జారీ సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. 2020 ఆర్థిక సంవత్సరంలో 8,838 ఓ-1 వీసాలను జారీ చేయగా.. 2023 ఆర్థిక సంవత్సరంలో ఆ సంఖ్య 18,994కు పెరిగింది. అయితే, దీని దరఖాస్తు రుసుము మాత్రం 10వేల డాలర్ల నుంచి 30వేల డాలర్లుగా ఉంది. సాధారణంగా హెచ్-1బీ దరఖాస్తుకు అయ్యే ఖర్చు 970డాలర్ల నుంచి 7,775 డాలర్లుగా ఉంటుంది. ఈ వీసాలను అత్యధికంగా పొందుతున్న వారిలో బ్రిటన్, బ్రెజిల్ తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. 2020లో 487 మంది భారతీయులకు ఓ-1 వీసా రాగా.. 2023 నాటికి ఆ సంఖ్య 1418కి పెరిగింది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాను పొందడం కష్టతరమవుతున్న సమయంలో భారత సైబర్ నిపుణులు, ఏఐ రీసెర్చర్లు. అథ్లెట్లు, డిజిటల్ కంటెంట్ క్రియేటర్లు ఈ ఓ-1 వీసాను అమెరికాకు వెళ్లేందుకు దగ్గరి దారిగా భావిస్తున్నారు. అటు గూగుల్, టెస్లా, ఓపెన్ ఏఐ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఓ-1 వీసా రూట్లో నియామకాలు చేపట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. హార్వర్డ్, కొలంబియా వంటి విశ్వవిద్యాలయాల్లో ఫ్యాకల్టీ, రీసెర్చర్ల కోసం ఓ-1 వీసాతో నైపుణ్యం గల వారిని నియమించుకుంటున్నారు. లాటరీ సమస్య లేకపోవడం, వీసా జారీ రేటు అత్యధికంగా ఉండటంతో భారత వృత్తి నిపుణులు ఎక్కువగా ఈ వీసాను ఆశ్రయిస్తున్నారు.

# ఆవును చంపిందనే కోపంతోనే.. పులులకు విషాహారం

*- ఐదు పులుల మృతిపై వీడిన మిస్టరీ*



చెన్నై: తన ఆవును ఒక పులి చంపేసిందనే కోపంతో విషం పెట్టి ఏకంగా ఐదు పులుల ప్రాణాలు తీశాడీ రైతు. తమిళనాడు- కేరళ సరిహద్దుల్లోని కర్ణాటక రాష్ట్రం చామరాజనగర జిల్లా హనూరు తాలూకా మలెమహదేశ్వర వన్యధామం పరిధిలో ఐదు పులులు అనుమానాస్పదంగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అటవీశాఖ అధికారులు పులులకు విషం పెట్టి చంపిన ఓ వ్యక్తితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. కర్ణాటకకు చెందిన మాదురాజు అనే రైతు తన ఆవును పులి వేటాడి.. చంపినందుకు ప్రతీకారంగా అక్కడ తిరిగే పులులకు విషం పెట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. తాము ఎంతో అపురూపంగా పెంచుకుంటున్న 'కెంచి' అనే ఆవును ఇటీవల అడవిలో ఓ పులి వేటాడి చంపడంతో తీవ్ర ఆవేదనకు గురైన మాదురాజు ఎలాగైనా అడవిలోని క్రూరమృగాలను చంపాలని పథకం వేశాడని అధికారులు తెలిపారు. అతడి స్నేహితులు కోనప్ప, నాగరాజు సహాయంతో చనిపోయిన తన ఆవు కళేబరంపై విషం చల్లి.. దానిని అడవికి సమీపంలో పడేశాడు. ఆ విష కళేబరాన్ని తిన్న ఓ తల్లి పులి, నాలుగు కూనలు ప్రాణాలు కోల్పోయాయి. దర్యాప్తులో ఈ విషయం వెల్లడి కావడంతో మాధురాజుని అతడికి సహకరించిన ఇద్దరు స్నేహితులను అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కోసం మీణ్యం ప్రాంతంలోని 'అరణ్య భవన్'కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ ఘటనపై పూర్తి నివేదిక అందిన తర్వాత నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రకు సూచించారు.

# ఎంపీ కారు డ్రైవర్‌కు గిఫ్ట్ డీడ్‌గా రూ.150 కోట్ల విలువైన భూమి

**- బినామీ వ్యవహారంగా అనుమానం**

**- దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

ముంబై: మహారాష్ట్రలో ఓ ఎంపీ కారు డ్రైవర్‌కు నిజాం దివాన్ వారసులు రూ.150కోట్ల విలువైన భూమి బహుమతిగా ఇవ్వడం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. ఎన్నో న్యాయపోరాటాల అనంతరం దక్కించుకున్న అత్యంత విలువైన భూమిని ఏ మాత్రం రక్తసంబంధం లేని వ్యక్తికి గిఫ్ట్ డీడ్‌గా ఇవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, దీనిపై ఓ న్యాయవాది ఫిర్యాదు చేయడంతో ఆర్థిక నేరాల విభాగం అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

శివసేన ఎంపీ సందీప్ భూమ్రే, ఆయన కుమారుడు ఎమ్మెల్యే విలాస్ వద్ద జావెద్ రసూల్ షేక్ అనే వ్యక్తి 13 ఏళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉంటున్న నిజాం దివాన్ వారసులు రూ.150 కోట్ల విలువైన మూడు ఎకరాల భూమిని గిఫ్ట్ డీడ్ కింద రాసిచ్చారు. దీనిపై ముజాహిద్ ఖాన్ అనే న్యాయవాది ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ భూమి పై దివాన్ వారసులు సుదీర్ఘమైన న్యాయపోరాటం చేశారని, 2022లో వారికి అనుకూలంగా తీర్పు రావడంతో దాన్ని దక్కించుకోగలిగారని ముజాహిద్ తెలిపారు. అంత విలువైన భూమిని రక్తసంబంధం లేని వ్యక్తికి గిఫ్ట్ ఎలా ఇస్తారని ఆయన తన ఫిర్యాదులో ప్రశ్నించారు.

కాగా, ఈ వివాదంపై జావెద్‌ను పోలీసులు ప్రశ్నించగా.. దివాన్ వారసులతో తమకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, అందుకే తనకు ఆ భూమిని రాసిచ్చారని అతడు పేర్కొన్నట్లు సమాచారం. ఇక, ఈ విషయంపై పోలీసులు తనను సంప్రదించారని ఎమ్మెల్యే విలాస్ స్పష్టం చేశారు. అయితే, ఈ భూమి బదిలీకి సంబంధించిన విషయాలేవీ తనకు తెలియవని పోలీసులకు స్పష్టం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై స్థానిక సీనియర్ పోలీస్ అధికారి మాట్లాడుతూ.. ఫిర్యాదుపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గిఫ్ట్ డీడ్‌పై సంతకం చేసిన వారితో పాటు సంబంధిత కుటుంబసభ్యులకు సమన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. డ్రైవర్, దివాన్ వారసులకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కాగా ఇదేదో బినామీ వ్యవహారంగా పోలీసులు అనుమానిస్తున్నారు.

# రా అధిపతిగా పరాగ్ జైన్

*- ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర*

*- పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి*



న్యూఢిల్లీ: భారత విదేశీ గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (ఆర్ఏడబ్ల్యూ-రా) తదుపరి చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. 1989 పంజాబ్ కేడర్‌కు చెందిన ఆయన.. జులై 1న ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30న ముగియనుండడంతో తదుపరి అధిపతిగా పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర నియామకాల కేబినెట్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది.

నిఘా విభాగంలో 'సూపర్ డిటెక్టివ్‌గా పేరున్న పరాగ్ జైన్ ఎన్నో కీలక ఆపరేషన్లకు నేతృత్వం వహించారు. ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లోనూ కీలకంగా వ్యవహరించారు. పీవోకేతోపాటు పాకిస్థాన్‌లో అనేక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసేందుకు కొన్ని నిమిషాలే పట్టినప్పటికీ.. ఈ కచ్చితమైన లక్ష్యాలను సాధించేందుకు మన నిఘా విభాగం కొన్నేళ్ల పాటు గ్రౌండ్‌వర్క్ చేసింది. పాకిస్థాన్ మిలటరీ కదలికలు, ఉగ్ర స్థావరాలు వంటి కీలక ఇంటెలిజెన్స్ సమాచారం సేకరణలో జైన్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. 2021లో పంజాబ్ లో డీజీపీ ర్యాంక్ పొందిన జైన్.. డిప్యుటేషన్ పై కేంద్ర సర్వీసుల్లోకి వచ్చారు. పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ (ఏఆర్‌సీ) అధిపతిగా సేవలందిస్తున్నారు. పరాగ్ జైన్‌కు వ్యూహాత్మక ఇంటెలిజెన్స్ వర్క్, ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్‌లో విశేషానుభవం ఉంది. ప్రస్తుతం 'రా'లో ఆయన రెండవ మోస్ట్ సీనియర్‌గా ఉన్నారు. 'రా'లో 15 ఏళ్లుగా అంకిత సేవలందిస్తూ.. భారతదేశ కౌంటర్ టెర్రరిజం వ్యూహ రూపకర్తగా కీలక భూమిక పోషిస్తున్నారు.

గ్లోబల్ ఇంటెలిజెన్స్ అనుభవం కూడా జైన్‌కు విశేషంగా ఉంది. కెనడాలోని అట్టావాలో ర్యాడికల్ సిక్కు వేర్పాటువాద నెట్‌వర్క్‌ను ట్రాక్ చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు. శ్రీలంకలోనూ దౌత్య ప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం..

**దర్యాప్తు అధికారికి ఎక్స్ కేటగిరీ భద్రత**



న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ఘోర ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఈ బృందానికి నేతృత్వం వహిస్తోన్న సంస్థ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్‌కు భద్రత పెంచారు. ఆయనకు ముప్పు పొంచి ఉన్నట్లు నిఘా సంస్థలు అంచనా వేయటంతో ఇక నుంచి 'ఎక్స్' కేటగిరీ భద్రత కల్పిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వర్గాలు శనివారం వెల్లడించాయి. జూన్ 16 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నాయి. దీని ప్రకారం.. ఆయనకు సీఆర్పీఎఫ్ కమాండోలతో రక్షణ కల్పిస్తున్నారు.

జూన్ 12న ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకోగా.. ఆ మరుసటి రోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్ బాక్స్ ను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

# అధ్యక్ష పదవి ఆషామాషీ కాదు

## ట్రంప్ కీలక వ్యాఖ్యలు

అధ్యక్ష పదవిని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పదవిలో ఉండటం చాలా ప్రమాదకరమన్నారు. శుక్రవారం వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా గతేడాది పెన్సిల్వేనియాలో అధ్యక్ష ఎన్నికల ప్రచార ర్యాలీలో జరిగిన హత్యాయత్నాన్ని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. అధ్యక్ష పదవి ప్రమాదకరమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకొని ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా అధ్యక్షుడి బాధ్యతలను ఇతర ప్రమాదకరమైన వృత్తులతో ఆయన పోల్చారు. కారు రేసింగ్, బుల్ రైడింగ్‌లాగే ఇక్కడ కూడా చావు ఎప్పుడు ఎదురవుతుందో చెప్పలేమన్నారు. ఈవిషయం తనకు ఎవరైనా ముందే చెప్పిఉంటే.. తాను ఈ రేసులో ఉండేవాడిని కాదన్నారు. ఇది చాలా ప్రమాదకరమైన వృత్తి అని ఉద్ఘాటించారు. గతంలో ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన సంగతి తెలిసిందే. గతేడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. పెన్సిల్వేనియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ట్రంప్ కుడిచెవికి గాయమైంది. తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్ ఫా బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఒక వ్యక్తి ఫెన్సింగ్ వద్దకు తుపాకీతో రావడాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి. అనంతరం కాల్పులు జరిపి అతడిని అరెస్టు చేశారు. కొన్ని రోజుల అనంతరం ట్రంప్ పాల్గొన్న సమావేశం సమీపంలో ఉన్న నేషనల్ కన్వెన్షన్ సమీపంలో మాస్క్ ధరించిన ఓ సాయుధ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. ఆ వ్యక్తి తన వీపుకు తగిలించుకున్న బ్యాగులో ఏకె-47 తుపాకీని మోసుకెళ్లినట్టు ఫాక్స్ న్యూస్ పేర్కొంది.

### ఇరాన్‌కు అంతసాయమా?.. అదంతా ఫేక్

పౌరుల అవసరాల కోసం అణు విద్యుదుత్పత్తికి ఇరాన్‌కు సహకరించేందుకు అమెరికా 30 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేస్తుందంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ



వార్తలపై తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అవన్నీ ఫేక్ వార్తలని స్పష్టం చేశారు. ఇరాన్ సైనికేతర అణు సౌకర్యాల కోసం 30 బిలియన్ డాలర్లు ఇస్తున్నట్లు నకిలీ వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించిందని ట్రంప్ మండిపడ్డారు. ఇదంతా ఫేక్ న్యూస్ అని స్పష్టం చేశారు. ఇరాన్‌తో కొత్త దౌత్య ఒప్పందానికి ట్రంప్ కార్యవర్గం సిద్ధమవుతుందని సీఎన్ఎన్ ఓ కథనాన్ని ప్రచురించింది. దాని ప్రకారం.. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడుల అనంతరం ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతో శ్వేతసౌధంలో సమావేశమయ్యారు. అదే సమయంలో కొందరు ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. అప్పుడు ఇరాన్ పౌర అణుకార్యక్రమానికి 20నుంచి 30 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందనే అంచనాకు వచ్చారు. ఆ మొత్తంలో కొంత అరబ్ దేశాలు పంచుకోవాలని యూఎస్ ఆశిస్తోంది. దీంతో ఎలాగైనా టెహ్రాన్‌ను చర్చలకు టేబుల్ పైకి తీసుకువచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తుందనేది అందులోని సారాంశం. తాజాగా దీన్నే ట్రంప్ తోసిపుచ్చారు.

# పాక్‌లో ఆత్మాహుతి దాడి

## పదహారుమంది సైనికులు దుర్మరణం



పాకిస్థాన్‌లో తాలిబన్ హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ జరిపిన ఆత్మాహుతి దాడిలో 16మంది సైనికులు ప్రాణాలు కోల్పోయినట్టు ఆ దేశ సైనికాధికారులు ప్రకటించారు. ఈ దాడిలో పౌరులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు సహా 24మందికి తీవ్ర గాయాలయినట్టు తెలిపారు. అఫ్గాన్ సరిహద్దులోని ఖైబర్ పుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం ఉగ్రవాది పేలుడు పదార్థాలున్న వాహనంతో సైనిక కాన్వాయ్ పైకి దూసుకెళ్లాడని అన్నారు. వాహనంలో భారీ పేలుడు సంభవించడంతో 13మంది పాక్ సైనికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ.. మరో ముగ్గురు మృతిచెందారు. పేలుడులో రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో వాటిలో ఉన్న ఆరుగురు పిల్లలు గాయపడినట్టు అధికారులు పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ఈ పేలుడు ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రకటన చేసింది.

# ట్విట్టర్ కిల్లర్ ఉరితీత

## హంతకుడు షిరైషిని శిక్షించిన జపాన్

జపాన్ రాజధాని టోక్యోలో 9మందిని కర్కశంగా హత్య చేసిన నేరస్థుడిని శుక్రవారం ఉరితీశారు. జపాన్‌లోని ఒక అపార్ట్‌మెంట్ ఫ్లాట్లో ఎనిమిది మంది మహిళలు, ఓ పురుషుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన 2017లో కలకలం సృష్టించడం తెలిసిందే. ఆ ఫ్లాట్‌లో ఉండే తకహిరో షిరైషిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

తాను చంపిన 9మంది ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటున్నట్టు వివిధ సందర్భాలలో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని గమనించి, ట్విటర్ ద్వారా వారిని సంప్రదించి, వారు చనిపోవడానికి సహాయం చేశానని చెప్పాడు. ఈ హత్యలతో అతడు 'ట్విటర్ కిల్లర్'గా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాడు.

నిందితుడు ఆ ఎనిమిది మంది మహిళలపై అత్యాచారానికి పాల్పడి వారిని చంపేశాడని, మృతుల్లో టీనేజర్లు కూడా ఉన్నారని దర్యాప్తులో తేలింది. కేసు దర్యాప్తు అనంతరం 2020లో షిరైషికి మరణశిక్ష ఖరారు చేశారు. తాజాగా టోక్యో డిటెన్షన్ హౌస్‌లో షిరైషిని ఉరితీసినట్టు అధికారులు వెల్లడించారు.

# తీరు మార్చుకోని పాక్!

- ఉగ్ర శిబిరాల పునరుద్ధరణ ప్రయత్నాలు
- భారత నిఘా వర్గాల వెల్లడి

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్.. పాక్‌లోని ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర గ్రూపులకు చెందిన పలు కీలక స్థావరాలను భారత సైన్యం నేలమట్టం చేసింది. అయినా తీరు మార్చుకోని దాయాది దేశం ఉగ్రస్థావరాలను మళ్లీ పునరుద్ధరిస్తున్నట్టు నిఘావర్గాలు పేర్కొన్నాయి. ఉగ్రవాద లాంచ్ ప్యాడ్లు, శిక్షణా శిబిరాలను తిరిగి స్థాపించడానికి అక్కడి అధికారులు చురుకుగా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్, పాక్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాల పునర్నిర్మాణానికి ఆ దేశ



ప్రభుత్వం, దాని నిఘా సంస్థ ఐఎస్ఐ పెద్దమొత్తంలో నిధులు సేకరిస్తూ.. ఉగ్ర సంస్థలకు సహకరిస్తున్నట్టు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇతర దేశాలు వైమానిక దాడులకు పాల్పడితే సులభంగా తప్పించుకునేలా నియంత్రణ రేఖ సమీపంలోని దట్టమైన అడవుల్లో ఉగ్రవాద శిబిరాలను నిర్మిస్తున్నట్టు తెలిపాయి. లుని, పుట్వాల్, తైపు పోస్ట్, జమిలా పోస్ట్, ఉమ్రాన్వాలి, చాప్రార్, ఫార్వర్డ్ కహుటా, చోటా చక్, జంగ్లోరా వంటి ప్రాంతాల్లో వీటి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించాయి. ఈ శిబిరాల్లో థర్మల్ ఇమేజర్లు, ఫోలేజ్-పెనెట్రేటింగ్ రాడార్, ఉపగ్రహ నిఘాను ఎదుర్కొనేలా రూపొందించిన అధునాతన సాంకేతిక పరికరాలు అమరుస్తున్నట్లు సమాచారం.

### ఆపరేషన్ సిందూర్..

భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్‌ని తొమ్మిది ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన దాడుల్లో బవహల్పూర్ (జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తోయిబా) వంటి ఉగ్ర క్యాంపులు నేలమట్టమయ్యాయి. వీటిలో మర్కజ్ తొయిబా మదర్సా అత్యంత కీలకమైంది. దీనిని లష్కరే తొయిబా ప్రధాన కార్యాలయంగా వాడుతుంటారు. ఇక బవహల్పూర్‌లోని ఉస్మాన్ ఓ అలి క్యాంప్ జైషే ఉగ్రవాద సంస్థకు అత్యంత కీలకమైంది. భారత వైమానిక దాడుల్లో 1999లో జరిగిన ఐసీ 814 విమాన హైజాక్‌లో కీలక పాత్ర పోషించిన జైషే ఉగ్రవాది అబ్దుల్‌రవూఫ్ అజహర్ సహా 170మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# ముందు మర్యాదివ్వండి!

- అణు ఒప్పందం సంగతి తరువాత చూద్దాం
- ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ

ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. తమతో నిజంగా అణుఒప్పందం కావాలనుకుంటే ఖమేనీని మర్యాదగా సంబోధించాలని ట్రంప్‌నకు ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్



అరాగ్చీ సూచించారు. ఖమేనీ హత్యకు గురికాకుండా రక్షించామని, ఆయన కృతజ్ఞత లేనివాడని ఆరోపిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'ఖమేనీ ఎక్కడ ఆశ్రయం పొందారో నాకు కచ్చితంగా తెలుసు. ప్రపంచంలో అత్యంతశక్తిమంతమైన అమెరికా, ఇజ్రాయెల్ దళాల చేతుల్లో ఆయన జీవితాన్ని ముగించనివ్వలేదు. నేను అతనిని అతి ఘోరమైన చావునుంచి రక్షించాను. అయినా, నాకు ధన్యవాదాలు తెలపలేదు' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఈసందర్భంగా ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను సడలించే విషయాన్ని తాను ఇటీవల పరిశీలించానని తెలిపారు. అయినా, తనపై కోపం, ద్వేషంతో కూడిన ప్రకటనలు వస్తూనే ఉన్నాయని. అందుకే ఆంక్షలనుంచి ఉపశమనం కలిగించే విషయాన్ని విరమించుకున్నానని వెల్లడించారు. ఖమేనీని ఉద్దేశిస్తూ ట్రంప్ చేసిన పోస్టుపై ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ స్పందిస్తూ.. ఖమేనీని అగౌరవంగా సంబోధించడాన్ని ఖండించారు. ట్రంప్ నిజంగా తమతో ఒప్పందం జరగాలని భావిస్తుంటే తమ సుప్రీం లీడర్‌ను మర్యాదగా సంబోధించాలని సూచించారు. లక్షలమంది ఖమేనీ మద్దతుదారుల మనోభావాలను దెబ్బతీయొద్దంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరాన్ ప్రజలు తమ ధైర్యాన్ని ప్రపంచానికి చూపారన్నారు. ఇజ్రాయెల్‌కు మరో దారిలేక ట్రంప్ వద్దకు పరుగెత్తు కెళ్లిందన్నారు.

### ఖమేనీ హత్యకు బెదిరింపులు..

ఇదిలాఉండగా.. ఖమేనీని హత్య చేస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడటంపై ఇరాన్ తీవ్రంగా మండిపడింది. ఇది ఉగ్రవాదానికి స్పష్టమైన ఉదాహరణ అని ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి ఆరోపించారు. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఐరాసలో కోరారు.



# శతకంతో చెలరేగిన స్మృతి మందాన

**- బౌలింగ్‌లో మెరిసిన శ్రీచరణి**

**- ఇంగ్లాండ్‌తో తొలి టీ 20లో భారత మహిళల జట్టు ఘన విజయం**



స్మృతి మంధాన చెలరేగి ఆడటంతో ఇంగ్లాండ్ మహిళల జట్టుతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా 97 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్మృతి మంధాన (112: 62 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సులు) శతకంతో విరుచుకుపడటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఇంగ్లాండ్ 14.5 ఓవర్లలోనే 113 పరుగులకు ఆలౌటైంది. నాట్ సీవర్ (66: 42 బంతుల్లో 10 ఫోర్లు) టాప్ స్కోరర్. బ్యూమాంట్ (10), ఆరోట్ (12) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో శ్రీ చరణి (4/12) మెరిసింది. దీప్తి శర్మ 2, రాధా యాదవ్ 2, అమన్ జ్యోత్, అరుంధతి రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. రెండో టీ20 జులై 1న బ్రిస్టల్ వేదికగా జరగనుంది.

అంతకు ముందు మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా భారీ స్కోరు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. కెప్టెన్, ఓపెనర్ స్మృతి మందాన (112 : 62 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్ లు) శతకంతో విరుచుకుపడింది. హార్లీన్ డియోల్ (43, 23 బంతుల్లో7 ఫోర్లు), షెఫాలీ వర్మ (20), రిచా ఘోష్ (12) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో లారెన్ బెల్ 3, ఆర్లోట్, ఎకిలోన్ చెరో వికెట్ పడగొట్టారు.

మంధాన, షెఫాలీ తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరంభం నుంచి నిలకడగా బౌండరీలు బాదిన స్మృతి.. ఎకిలోన్ వేసిన ఏడో ఓవర్లో రెండు సిక్సులు బాదింది. ఈ క్రమంలోనే 27 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకుంది. ఆరోట్ బౌలింగ్‌లో షెఫాలీ వెనుదిరిగినా తర్వాత వచ్చిన హర్లీన్ దూకుడుగా ఆడింది. లిన్సే స్మిత్ వేసిన పదో ఓవర్ లో మూడు బౌండరీలు రాబట్టింది. జోరు కొనసాగించిన మంధాన.. లారెన్ బెల్ వేసిన 16 ఓవర్ లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి టీ20ల్లో తొలి శతకం (51 బంతుల్లో) అందుకుంది. అదే ఓవర్ చివరి బంతికి హర్లీన్ ఔటైంది. దీంతో 94 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. చివరి నాలుగు ఓవర్లలో భారత్ 39 పరుగులు చేసి మూడు వికెట్లు కోల్పోయింది. మందాన చివరి ఓవర్లో ఔటైంది.

కాగా ఈసీబీ సెలెక్ట్ ఎలెవన్‌తో జరిగిన టీ20 వార్మప్ మ్యాచ్‌లో రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తలకు గాయమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఇంగ్లాండ్ తో తొలి టీ20కి హర్మన్ ప్రీత్ కు విశ్రాంతి ఇచ్చారు. ఈ మ్యాచ్‌కు మంధాన సారథ్యం వహించింది.



# తొలిటెస్ట్‌లో విండీస్ చిత్తు

**159 పరుగులతో ఆస్ట్రేలియా ఘన విజయం**



వెస్టిండీస్‌లో తొలి టెస్టులో ఆస్ట్రేలియా 159 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో విండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ బ్యాటర్ షమార్ జోసెఫ్ (44) టాప్ స్కోరర్ కావడం గమనార్హం. జస్టిన్ గ్రీవ్స్ (38), జాన్ క్యాంప్ బెల్ (23), కీసే కార్టీ (20) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. క్రెయిగ్ బ్రాత్‌వైట్ (4), బ్రాండన్ కింగ్ (0), రోస్టన్ చేజ్ (2), షై హోప్ (2), అల్జారీ జోసెఫ్ (0), జోమెల్ వారికన్ (3), సీల్స్ (0) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ 5, నాథన్ లయన్ 2.. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ చెరో వికెట్ పడగొట్టారు.

పది పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్‌ను అలెక్స్ కేరీ (65), వెబ్‌స్టర్ (61), ట్రావిస్ హెడ్ (61) ఆదుకున్నారు. వెస్టిండీస్ పేసర్ షమర్ జోసెఫ్ (5/87) దెబ్బకు ఆసీస్ ఒక దశలో 65 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. సామ్ కొన్ట్జస్ (5), ఉస్మాన్ ఖవాజా (15), కామెరూన్ గ్రీన్ (15), జోష్ ఇంగ్లిస్ (15) విఫలమయ్యారు. అయితే ట్రావిస్ హెడ్ (61: 95 బంతుల్లో 8 ఫోర్లు), బ్యూ వెబ్‌స్టర్ (61) జోడీ నిలకడగా ఆడి జట్టును ఆదుకుంది. హెడ్ ఔటయ్యాక.. అలెక్స్ కేరీ (65)తో వెబ్‌స్టర్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 310పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 180కే ఆలౌట్ కాగా..విండీస్ 190 పరుగులు చేసింది.

# టీమిండియాను కలవరపెడుతున్న బర్మింగ్‌హామ్ సెంటిమెంట్



ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్ ఓటమితో సిరీస్‌లో వెనుకబడిన భారత్‌ను రెండో టెస్ట్ జరిగే బర్మింగ్‌హామ్ మైదానం సెంటిమెంట్ కలవర పెడుతోంది. ఈ మైదానం భారత్‌కు అసలు అచ్చిరాకపోవటమే అందుకు కారణం.

ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య జులై 2 నుంచి రెండో మ్యాచ్ ప్రారంభం కానుంది. తొలి టెస్టులో బ్యాట్‌తో అదరగొట్టి ప్రత్యర్థికి భారీ లక్ష్యం నిర్దేశించినా బౌలర్లు తేలిపోవడంతో టీమ్ ఇండియాకు ఓటమి తప్పలేదు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జబాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్టులో గెలిచి సిరీస్‌ను సమం చేయాలని భారత్ పట్టుదలతో ఉన్న టీమ్ ఇండియాను ఒక విషయం కలవరపెడుతోంది. భారత్‌కు కలిసిరాని మైదానాల్లో ఇది కూడా ఒకటి కావటమే అందుకు కారణం.

ఇప్పటివరకు ఈ స్టేడియంలో ఏడు టెస్టులు ఆడిన భారత జట్టు ఒక్క మ్యాచ్‌లోనూ గెలవకపోవడం గమనార్హం. ఈ మైదానంలో భారత్ ఉత్తమ ప్రదర్శన డ్రా మాత్రమే. 1986లో కపిల్ దేవ్ సారథ్యంలోని జట్టు మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. ఈ సారి ఎలాగైనా ఎడ్జబాస్టన్‌లో గెలిచి చరిత్ర సృష్టించాలనుకుంటున్న టీమ్ ఇండియాను మరో అంశం కలవరానికి గురిచేస్తోంది. వర్క్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశాలున్నాయి. బుమ్రా ఆడకపోతే ఇంగ్లాండ్ బ్యాటర్లు మరింత చెలరేగి ఆడొచ్చు.

ఈ మైదానంలో భారత్ చివరగా 2022లో మ్యాచ్ ఆడింది. బ్యాటర్లు రాణించడంతో అద్భుత విజయం సాధించేలా కనిపించింది. కానీ, చివరకు రెండో ఇన్నింగ్స్ లో బౌలర్లు విఫలమవడంతో మ్యాచ్ చేజేతులా ఇంగ్లాండ్‌కు అప్పగించేసింది. రిషబ్ పంత్ (146), రవీంద్ర జడేజా (104) శతకాలతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 416 పరుగులు చేసింది. సిరాజ్ (4/66), బుమ్రా (3/68) విజృంభించడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 284 పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకోని 378 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే, జో రూట్ (142), జానీ బెయిర్‌షో (114) శతకాలతో ఇంగ్లాండ్ విజయం సాధించింది.

*భారీ స్కోరు చేసినా..*

# ముంబయి ఇండియన్స్ న్యూయార్క్‌కు తప్పని ఓటమి

**- 238 లక్ష్యాన్ని ఛేదించిన సియాటెల్ ఆర్కాస్**

**- అమెరికా మేజర్ క్రికెట్ లీగ్**



మేజర్ లీగ్ క్రికెట్-2025లో భాగంగా అమెరికాలోని డాలస్ వేదికగా ముంబయి ఇండియన్స్ న్యూయార్క్, సియాటెల్ ఆర్కాస్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్లో సియాటెల్ ఆర్కాస్ జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి న్యూయార్క్ జట్టు నిర్ణీత 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 237 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ 60 బంతుల్లో 108, తాజిందర్ ధిల్లాన్ 35 బంతుల్లో 95 పరుగులు చేశారు. సియాటెల్ జట్టు బౌలర్లలో కైల్ మేయర్స్, జెరాల్డ్ కోయెట్జీ చెరో రెండు వికెట్లు తీశారు.

తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన సియాటెల్ ఆర్కాస్ జట్టు 20 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 238 పరుగులు చేసింది. దీంతో ముంబయి ఇండియన్స్ న్యూయార్క్ జట్టుపై 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. బ్యాటర్లలో షిమ్రోన్ హెట్మెయర్ 40 బంతుల్లో 97 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. కేల్ మేయర్స్ 37, సికిందర్ రాజా 30 పరుగులు చేశారు. ముంబయి ఇండియన్స్ న్యూయార్క్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ 3, డెలానో పోటీటర్ 2, ఎహ్సాన్ ఆదిల్, రుషిల్ ఉగార్కర్ చెరో వికెట్ తీసుకున్నారు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 29 జూన్ 2025


# నెటిజన్లకు సమంత ఛాలెంజ్



సమంత బాగా చిక్కిపోయిందని, అనారోగ్యంగా కనిపిస్తోందంటూ ఇటీవలి కాలంలో చాలా కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఫిట్‌నెస్ విషయంలో అత్యంత జాగ్రత్త తీసుకునే సమంత -తాజాగా ఈ కామెంట్లపై స్పందించారు. అంతేకాదు, సోషల్ మీడియా వేదికగా నెటిజన్లకు సవాలు పోస్టు పెట్టారు. సవాలు స్వీకరించలేని పక్షంలో పిచ్చి కామెంట్లు చేయొద్దన్నది ఆమె కండిషన్. ఆమె జిమ్‌లో పుల్ అప్స్ చేస్తోన్న రీల్‌ను ఇన్‌స్టాలో పోస్టు చేస్తూ.. ‘డీల్ కుదుర్చుకుందాం. ఇందులో చూపించిన విధంగా మీరు కనీసం మూడు పుల్ అప్స్ చేసేవరకూ ‘సన్నబడ్డావు’, ‘ఆరోగ్యం బాలేదా? లేదా ఏ ఇతర చెత్త కామెంట్స్ నాపై చేయొద్దు. పుల్ అప్స్ మీరు చేయలేకపోతే ఇకపై అవిధంగా మాట్లాడకండి” అని రాసుకొచ్చారు. సమంత ప్రస్తుతం నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆమె నిర్మించిన ‘శుభం’ ప్రేక్షకులను అలరించింది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న ‘రక్త బ్రహ్మాండ్’ చిత్రీకరణ దశలో ఉంది. దర్శకద్వయం రాజ్, డీకే దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆరోగ్యపరంగా ఆమె కొంతకాలం క్రితం మయోసైటిస్ బారిన పడిన విషయం తెలిసిందే. దానిని ఎదుర్కొనేందుకు తగిన జాగ్రత్తలు పాటిస్తున్నానని ఆమె అనేక సందర్భాల్లో చెప్పుకొచ్చారు.

# రెండోబిడ్డతో ఇలియానా






నటి ఇలియానా మరోసారి తల్లి అయ్యారు. జూన్ 19న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చినట్లు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. బాబు ఫొటోను షేర్ చేస్తూ ‘మా ప్రియమైన అబ్బాయి ‘కియాను రఫే డోలన్’ని పరిచయం చేస్తున్నందుకు హ్యాపీగా ఉంది’ అనే క్యాప్షన్ పెట్టారు. పోస్ట్ చూసిన పలువురు నెటిజన్లు, ప్రముఖులు ఇలియానాకు అభినందనలు చెబుతున్నారు. నటి ప్రియాంక చోప్రా ఈ పోస్టుకు స్పందిస్తూ అభినందనలు తెలిపారు. 2023లో మైఖేల్ డోలన్‌ను ఇలియానా ప్రైవేట్‌గా వివాహం చేసుకున్నారు. అదే ఏడాది ఆగస్టులో మొదటి బిడ్డకు జన్మనిచ్చారు. ‘కోవా ఫీనిక్స్ డోలన్’గా పేరు పెట్టినట్టు చెప్పారు. ఒకానొక సమయంలో తన పెళ్లి, భర్త గురించి వచ్చిన విమర్శల్ని సున్నితంగానే తోసిపుచ్చారు ఇలియానా.. ‘నన్నేమన్నా భరిస్తా.. కానీ నా కుటుంబసభ్యుల్ని ఏమైనా అంటే ఊరుకునేదే లేదు..’ అంటూ పోస్ట్ పెట్టారు. ఇక ‘దేవదాస్’తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఇలియానా.. కొంతకాలంగా తెలుగు పరిశ్రమకు దూరంగా ఉంటోంది. ఈమె తెలుగు తెరపై చివరిసారి 2018లో కనిపించింది. రవితేజ హీరోగా నటించిన ‘అమర్ అక్బర్ ఆంటోనీ’లో నటించారు.

# దర్శకుడినైతే.. నటన మానేస్తా



‘సితారే జమీన్ పర్’తో ఆడియన్స్ మనసులను కదిలించారు బాలీవుడ్ హీరో ఆమిర్ ఖాన్. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న సినిమా విజయం తర్వాత ఆమిర్ ఓ ఇంటర్వ్యూలో తన మనోభావాలను పంచుకున్నారు. ‘నాకు నటనంటే ఎంతో ఇష్టం. అందుకే దర్శకత్వంవైపు వెళ్లలేదు’ అన్నారు. ఆమిరాఖాన్ దర్శకత్వం వహించిన ఒక్క సినిమా ‘తారే జమీన్ పర్’. ఆ ప్రాజెక్టు హిట్ టాక్ తెచ్చుకున్నా.. తరువాత మళ్లీ సినిమా దర్శకత్వం వైపు ఆయన వెళ్లలేదు. తాజాగా ఆ విషయంపై మాట్లాడుతూ.. “ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ దర్శకత్వంవైపు వెళ్తే.. నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని చేయలేం కాబట్టి నటన మానేయాలి. ‘తారే జమీన్ పర్’కు అనుకోని పరిస్థితుల్లో దర్శకత్వం వహించానంతే. అప్పుడు నేనున్న పరిస్థితులు అలా ప్రేరేపించాయి. కానీ, నటన అంటే ఇష్టం కనుక మళ్లీ అటువైపు వెళ్లలేదు’ అని చెప్పారు.

**అది సూపర్ హీరో సినిమానే..**

లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తాను నటించేది సూపర్ హీరో సినిమాగా ఆమిర్ చెప్పుకొచ్చారు. “ప్రతిభావంతుడైన లోకేశ్‌తో కలిసి వర్క్ చేసేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లడానికి ఇంకా సమయం పడుతుంది. రాజ్‌కుమార్ హిరాణీతో సినిమా పూర్తిచేశాక అందులో నటిస్తాను. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో దీన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి” అని చెప్పారు.

# అలా ప్లాన్ చేసుకున్నాం..



గతేడాది చివరిలో నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా.. సినిమాలు, సిరీస్‌లతో ఇద్దరూ బిజీ అయ్యారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాన్ని సమన్వయం చేస్తూ ముందుకెళ్తున్నారు. ఓ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్‌ను అలాగే విశ్లేషించారు చైతన్య. శోభితతో జీవితం హ్యాపీగా సాగిపోతుంది. వారం మొత్తం వర్క్ లైఫ్‌లో ఇద్దరం బిజీ. వారాంతంలో మాత్రం వ్యక్తిగత జీవితానికే టైమ్ స్పెండ్ చేస్తున్నాం. ఒక విషయంలో కచ్చితమైన నియమాన్ని పాటిస్తామంటూ ఆనందంగా చెప్పుకొచ్చారు. “వర్క్ లైఫ్ కారణంగా ఇద్దరం బిజీ. అందుకే -క్వాలిటీ టైము స్పెండ్ చేయడానికి, అనుబంధాన్ని పెంచుకోవడానికి కొన్ని నియమాలు పెట్టుకున్నాం. ముఖ్యంగా మేమిద్దరం హైదరాబాద్‌లోనే ఉంటే తప్పకుండా ఉదయం, రాత్రి సమయాల్లో కలిసే భోజనం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆదివారాల్లో మాకు నచ్చిన విధంగా ఉంటాం. మూవీ నైట్, షికారుకు వెళ్లడం, నచ్చిన ఫుడ్ ఆర్డర్ చేసుకోవడం, లేదా కుక్ చేసుకోవడం.. ఇలా ఆ క్షణాలను ప్రత్యేకంగా, మధుర జ్ఞాపకంగా మార్చుకుంటాం. తనకు పుస్తకాలు చదవడం అంటే ఇష్టం. నాకు రేసింగ్‌పై ఆసక్తి. ఇద్దరం కలిసి హాలిడే ప్లాన్స్ వేస్తాం” అని నాగచైతన్య చెప్పుకొచ్చారు.

## త్వరలో.. ఫ్యామిలీ మ్యాన్-3

ప్రేక్షకులను విశేషంగా అలరించిన భారతీయ వెబ్ సిరీసుల్లో ‘ఫ్యామిలీ మ్యాన్’ ఒకటి. ఇప్పటివరకూ రెండు సీజన్లు పూర్తి చేసుకున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ ముచ్చటగా మూడోసారి అలరించడానికి సిద్ధమైంది. మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించగా.. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో ‘ఫ్యామిలీమ్యాన్: సీజన్3’ త్వరలోనే అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా టీమ్ సర్‌ప్రైజ్ ఇస్తూ.. టీజర్‌ను విడుదల చేసింది. ఆసక్తికరంగా ఉన్న ఆ వీడియోలో ‘మీరేం చేస్తుంటారంటూ.. ఓ వ్యక్తి మనోజ్‌ని అడగ్గా.. ‘నేను లైఫ్ అండ్ రిలేషన్ షిప్ కౌన్సిలర్‌ని అంటూ తివారీ అతడికి సమాధానమిచ్చాడు. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు భారీస్థాయిలో ఉండనున్నట్లు టీమ్ తెలిపింది. ‘ది ఫ్యామిలీ మ్యాన్’ ఈజ్ బ్యాక్.. న్యూ సీజన్ కోసం వేచి ఉండండి అంటూ వీడియోను ముగించింది.

## షఫాలీ.. అనుమానాస్పద మృతి

‘కాంటా లగా’ సాంగ్ ఫేమ్, నటి షఫాలీ జరివాలా (42) మృతి చిత్ర సీమను షాక్‌కు గురిచేసింది. ఆమె కార్డియాక్ అరెస్ట్‌తో మరణించి నట్టు తొలుత వార్తలొచ్చినా..ముంబయి పోలీసులు ఇచ్చిన సమాచారంతో ఆమె మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. “అర్ధరాత్రి సమయంలో మాకు సమాచారం రావడంతో.. అంధేరీలోని షఫాలీ నివాసంలో మృతదేహాన్ని పరిశీలించాం. పోస్టుమార్టం నిమిత్తం కూపర్ ఆస్పత్రికి తరలించాం. మరణానికిగల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు” అని ముంబయి పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె అపార్ట్‌మెంట్‌ను ఫోరెన్సిక్ నిపుణులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అటు పోలీసులు కూడా ఇంట్లో సోదాలు చేస్తున్నారు. వంట మనిషి, ఇంట్లో పనిచేసే వారిని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతానికి కేసును అనుమానాస్పద ఘటనగానే పరిగణనలోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

ఈ ఉదయం షఫాలీ భర్త పరాగ్ త్యాగీ అపార్ట్‌మెంట్ బయట పెంపుడు శునకంతో నడుస్తూ కన్పించారు. నిన్న రాత్రి షఫాలీ అస్వస్థతకు గురవడంతో పరాగ్ ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె కార్డియాక్ అరెస్టుతో మృతిచెందినట్లు తొలుత వార్తలు వచ్చినప్పటికీ.. కుటుంబసభ్యులు దాన్ని ధృవీకరించలేదు. “శుక్రవారం రాత్రి 11.15 గంటలకు ఆమెను ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయింది” అని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

